సాక్షి 24|7

వికారాబాద్

బుధవారం 3-1-2018



కొడంగల్ రూరల్: లక్ష్మీపల్లిలో వరి నారుకు నీరు పెడుతున్న రైతు సాయిప్ప



జాఫర్‌పల్లి సమీపంలో నిర్మిస్తున్న నీటిశుద్ధి కేంద్రం సంపులు

- ఇష్టారాజ్యంగా మిషన్ భగీరథ పనులు
- తూతూ మంత్రంగా పైప్‌లైన్ల నిర్మాణం
- ఫీటులోతు కూడా తవ్వకుండానే పైపులు వేస్తున్న వైనం

జిల్లాకు మంజూరైన నిధులు రూ.1,035కోట్లు

971 ఆవాస ప్రాంతాలకు నీరందించాలనేది లక్ష్యం

158 ఎంఎల్‌డీ సామర్థ్యంతో ప్రధాన సంపుల నిర్మాణం

నాణ్యత నాసి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనుల్లో నాణ్యత కొరవడుతోంది. ప్రధాన పైప్‌లైన్‌తో పాటు గ్రామాలకు వేస్తున్న ఇంటర్నల్ పైప్‌లైన్ల నిర్మాణంలోనూ ఇదే తంతు కొనసాగుతోంది. ఈ విషయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణా లోపం స్పష్టంగా కనిపిస్తోంది. కాంట్రాక్టర్లు నియమించుకున్న ఇంజినీర్లు.. సూపర్‌వైజర్ల కనుసన్నల్లోనే ఈ పనులు జరుగుతున్నాయి. దీంతో నాణ్యత గాలిలో దీపంలా మారింది. అనేక సందర్భాల్లో స్థానికులు స్వయంగా ఫిర్యాదు చేస్తేకానీ అధికారులు ఈ విషయాన్ని గుర్తించడం లేదు. చాలా చోట్ల ఫీటు లోతు కూడా తవ్వకుండానే ఇంటర్నల్ లైన్లు వేస్తున్నారు. ఇందులో వేసిన పైపులు భూమిలో పూర్తిగా మునగకపోవడంతో రెండు మూడు రోజుల్లోనే పైకి తేలుతున్నాయి.

– పరిగి

వివరాలు 2లో ▶

ఖుషీవలురు

నిరంతర విద్యుత్ సరఫరాపై రైతుల హర్షం

- కరెంటు కోసం పడిగాపులు తప్పాయని ఆనందం
- 'సాక్షి' విజిట్‌లో.. అన్నదాతల మనోగతం

జిల్లాలోని సబ్ స్టేషన్లు: 65

మొత్తం కనెక్షన్లు: 2,60,460

వ్యవసాయ కనెక్షన్లు: 58,000

గతంలో విద్యుత్ వినియోగం..

నిత్యం: 90-95 మిలియన్ యూనిట్లు

ప్రస్తుత డిమాండ్:

135 - 140 మిలియన్ యూనిట్లు

-సాక్షి, వికారాబాద్

వివరాలు 2,8,9,లో ▶

రైతుల సంక్షేమం కోసం ఆలోచించిన స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి తర్వాత సీఎం కేసీఆర్ మాత్రమే. సాగుకు



వైఎస్సార్ తర్వాత.. సీఎం కేసీఆరే

24 గంటల కరెంటు సరఫరా నిర్ణయం చరిత్రాత్మకం. ప్రభుత్వ వరంపై కర్షకులు సంతోషంగా ఉన్నారు. కరెంటు బాధలు పోయినట్లే. అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో ఈ విజయం సాధించడం హర్షణీయం. నిరంతర విద్యుత్‌తో వ్యవసాయం రంగం మరింత అభివృద్ధి చెంది రైతులు బాగుపడతారు.

–మోహన్‌రెడ్డి, రైతు, కొత్తగడి

కలెక్టర్‌గా ఉమర్ జలీల్



సాక్షి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా సయ్యద్ ఉమర్ జలీల్(1998 బ్యాచ్)ను నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్న జలీల్‌కు కలెక్టర్‌గా ఇదే తొలి పోస్టింగ్. గతంలో ఇక్కడ పనిచేసిన దివ్యాదేవరాజన్‌ను డిసెంబర్ 16న ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ చేసిన సర్కారు.. ఆమె స్థానంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావుకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేస్తూ

మిగతా 2వ పేజీలో ▶



'నిషా'రెత్తించారు!

- ఏడాది చివరి రోజు రూ.50 కోట్ల మద్యం అమ్మకాలు
- డిసెంబర్‌లో మొత్తం రూ.408 కోట్ల విక్రయాలు
- గతంతో పోల్చితే 20 శాతం అదనం
- ధర పెరిగినా వెనక్కి తగ్గని మద్యంప్రియులు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: మద్యం ప్రియులు 'ఫుల్' జోష్‌తో కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. డిసెంబర్ 31వ తేదీన ఒక్క రోజే సుమారు రూ.50 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయంటే.. మత్తులో ఏవిధంగా మునిగితేలారో అర్థమవుతోంది. ఉమ్మడి జిల్లాలోని 412 మద్యం దుకాణాలు, 390 బార్ల పరిధిలో సాధారణ రోజుల్లో విక్రయాలు రూ.11 కోట్లకు మించవు. కానీ ఏడాది చివరి రోజున

మిగతా 2వ పేజీలో ▶

FOCUS

పంచ్ పడితే పతకమే!

ఎక్కడో మారుమూల తండాలో పుట్టిన ఆ యువకుడు అంతర్జాతీయ స్థాయి బాక్సర్‌గా ఎదిగాడు. దేశసేవ కోసం సైనికుడైనా.. తాను నేర్చుకున్న బాక్సింగ్‌ను వదల్లేదు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండలం డొక్కలబావి తండాకు చెందిన సఫావత్ వెంకటేశ్వర్లు ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మన రాష్ట్రానికి పతకాల పంట పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

వివరాలు 7వ పేజీలో


తాండూరులో వంటావార్పుతో నిరసన వ్యక్తంచేస్తున్న రైతులు

సాగునీటి కోసం రైతుల ఆందోళన

- తైబందీ చేసినా నీళ్లు వదలడం లేదని ధర్నా
- ఇరిగేషన్ కార్యాలయం ఎదుట వంటావార్పు
- అన్నదాతల ఆత్మహత్యాయత్నంతో ఉద్రిక్త వాతావరణం


ఇరిగేషన్ ఆఫీసులో పురుగుమందు డబ్బా పట్టుకుని సిబ్బందితో వాగ్వాదం చేస్తున్న రైతులు

తాండూరు: వికారాబాద్ జిల్లాలోని జుంటుపల్లి ప్రాజెక్టు నుంచి ఆయకట్టు పొలాలకు తాగునీరు అందించాలనే డిమాండ్‌తో యాలాల మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన రైతులు మంగళవారం ఆందోళనకు దిగారు. తాండూరు పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. పలువురు అన్నదాతలు పురుగుమందు డబ్బాలతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. తమ ఆక్రందనలను పట్టించుకోని అధికారుల తీరు కలచివేస్తోందని, ఈ సమస్య పరిష్కారానికి చావే శరణ్యమని ఆవేదన వ్యక్తంచేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అక్కంపల్లి గ్రామానికి చెందిన రైతులకు సంబంధించి జంటుపల్లి ప్రాజెక్టు కింద 300 ఎకరాల ఆయకట్టు భూమి ఉంది. 150 ఎకరాలకు సాగు నీరు అందిస్తామని నీటిపారుదల శాఖ అధికారులు తైబందీ నిర్వహించారు. రబీ సీజన్‌లో నాట్లు ప్రారంభమైనా నీళ్లు వదలకపోవడంతో రైతులు ఆందోళన చేపట్టారు. నాలుగు రోజుల క్రితం ధర్నా చేస్తే రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ఏఈ ధర్మకుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 10నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహించారు. ఆందోళనకారులకు సర్దిచెప్పాల్సిన ఏఈ ధర్మకుమార్ దురుసుగా వ్యవహరించారు. 'మీ ఇష్టం వచ్చింది చేసుకోండి' అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దీనిపై మండిపడిన రైతులు వంటావార్పులో భాగంగా వండిన అన్నంలో పురుగుల మందు పోసి తినేందుకు ప్రయత్నించారు. అంతలోనే ఉరేసుకుంటానంటూ ఓ రైతు కార్యాలయం పక్కనున్న చెట్టుపైకి ఎక్కడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. స్థానికులు కలుగజేసుకొని రైతులను శాంతిపజేశారు.

పోరాటం తప్పదు...

జుంటిపల్లి ప్రాజెక్టు ఆయకట్టు రైతుల సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటం తప్పదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్ హెచ్చరించారు. ఆందోళనకారుల వద్దకు వెళ్లి మద్దతు తెలిపారు. పోరాడి సమస్యను పరిష్కరించుకోవాలని, పిరికివారిలా ఆత్మహత్యాయత్నాలు చేయొద్దని సూచించారు. అనంతరం నీటి పారుదల శాఖ డీఈఈ నీరజతో ఫోన్‌లో మాట్లాడారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని ఆమె హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. బీజేపీ తాండూరు నియోజకవర్గ కన్వీనర్ పూజారి పాండు, పట్టణ అధక్షుడు భద్రేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఖుషీవలురు

సాక్షి, వికారాబాద్: కరెంటు కష్టాలకు చెక్ పడింది. విద్యుత్ కోసం రాత్రిళ్లు పడిగాపులు కాయాల్సిన దుస్థితి నుంచి రైతన్నకు విముక్తి లభించింది. వచ్చే సంవత్సరం 2018 జనవరి నుంచి వ్యవసాయానికి 24 గంటల పాటు అందజేయబోతున్నామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు గత డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి నుంచి సాగుకు నిరంతర విద్యుత్ సరఫరా ప్రారంభమైంది. దీనిపై రైతుల అభిప్రాయాలు, క్షేత్రస్థాయి పరిస్థితులను వెల్లడించేందుకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా 'సాక్షి' విజిట్ నిర్వహించింది. సాధారణంగా వ్యవసాయానికి ప్రతీరోజు జిల్లాలో 90 నుంచి 95 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం. నిరంతర సరఫరాతో 135 నుంచి 140 మిలియన్ యూనిట్ల వరకు పెరిగే అవకావముందని అధికారులు పేర్కొంటున్నారు.

58 వేల వ్యవసాయ పంపుసెట్లు..

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సాగుకు నిరంతర విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. జిల్లాలోని 18 మండలాల పరిధిలో 65 విద్యుత్ సబ్‌స్టేషన్లు, 55 వేల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. రెండు 220/132 కేవీ సబ్‌స్టేషన్లు, ఐదు 132/33 కేవీ సబ్‌షేషన్లు, యాభై ఎనిమిది 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, 242 ఫీడర్లు ఉన్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరాను మెరుగుపర్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే రూ.48.4 కోట్లతో.. 33/11 కేవీ సామర్థ్యం కలిగి 22 కొత్త సబ్‌స్టేషన్లను నిర్మిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని విభాగాల్లో కలిపి 2,60,460 విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటిలో వ్యవసాయానికి 55 వేల కనెక్షన్లు ఉన్నాయి. గతంలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగానూ, 9 గంటల సరఫరా రెండు విడతల్లో ఇచ్చిన సమయంలో రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లను బిగించుకున్నారు. దీంతో పొలం వద్ద అందుబాటులో ఉన్నా, లేకున్నా విద్యుత్ సరఫరా ఆగిపోయి తిరిగి ప్రారంభమైతే వ్యవసాయ బోరుమోటార్లు ఆటోమేటిక్‌గా పనిచేసేవి. అప్పట్లో రెండు విడతలుగా అంటే 4 గంటలు పగలు, 5 గంటల రాత్రి సరఫరా కావడంతో ఇటు విద్యుత్, అటు సాగునీరు వృథా అయ్యేది కాదు.

'ఆటోమేటిక్'పై భిన్నాభిప్రాయాలు..

ప్రస్తుతం నిరంతర సరఫరా కావడంతో ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలంటున్న ప్రభుత్వ సూచనపై రైతులు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశారు. భూగర్భ జలాల పరిరక్షణ, విద్యుత్ వృథాకు అడ్డుకట్ట వేయాలనే తలంపుతో చేస్తున్న ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపు విన్నపానంపై సానుకూల ధృక్పధంతో సహకరించాలని ప్రభుత్వం సూచిస్తోంది. నిరంతర సరఫరా కారణంగా రాత్రిళ్లు చేనుకు నీరు పెట్టాల్సిన అవసరం ఉండదు. ఫలానా సమయానికే విద్యుత్ సరఫరా ఉంటుందనే ఆత్రుత అవసరం లేదు. దీనివల్ల ఆటోమేటిక్ స్టార్టర్ల పని ఉండదనేది అధికారులు అభిప్రాయం. ఇదిలా ఉండగా ఏదో ఓ కారణం చేత సరఫరాలో అంతరాయం కలుగుతూనే ఉంటుందని, మరమ్మతులు వచ్చినప్పుడు ఎల్‌సీ (లైన్ క్లియరెన్స్) తీసుకున్న సమయంలో పవర్ సప్లయ్ ఆగిపోతుందని రైతులు చెబుతున్నారు. దీంతో మోటారు ఆగిపోతే ఆన్ చేయడానికి పొలానికి వెళ్లాల్సి వస్తుందని చెబుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలని, ఆటోమేటిక్ స్టార్టర్లయితే వాటంతట అవే బోర్లకు విద్యుత్ సరఫరా చేస్తాయని పేర్కొంటున్నారు.

ఇటీవల సాగుకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుండటంపై కొంతమంది రైతులు ఇంత కరెంటు అవసరం లేదని, సరఫరా నిరంతరం ఉండాలని కొంతమంది అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆటోమేటిక్ స్టార్టర్లు ఉండడం వల్ల రేయింబవళ్లు మోటార్లు నడిచి సాగునీరు, విద్యుత్ కూడా దుర్వినియోగం అవుతుందని మరికొంతమంది తెలిపారు.

మొబైల్ స్టార్టర్లతో ప్రయోజనం..

ఇటీవలి కాలంలో మొబైల్ స్టార్టర్‌గా పిలిచే పరికరం మార్కెట్‌లోకి అందుబాటులోకి వచ్చింది. ఇందులో ఒక సిమ్‌కార్డు ఉంటుంది. విద్యుత్ సరఫరా నిలిచిపోయినా, బావిలోగాని, బోరులోగాని నీరు అయిపోయినా సంబంధిత రైతు మొబైల్‌కు వాయిస్ కాల్ వస్తుంది. తెలుగు భాషలోనే వాయిస్ కాల్ వచ్చే విధంగా ఫీడ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. నిరక్షరాస్యులకైనా ఈ వాయిస్ సులభంగా అర్థమవుతుంది. సదరు రైతు రెండు సార్లు వాయిస్ కాల్‌కు స్పందించకపోతే సెల్‌ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. దీంతో రైతు అప్రమత్తమయ్యే వీలుంటుంది. ఉన్న చోట నుంచే ఆన్– ఆఫ్ చేసుకునే వెసులుబాటు ఇందులో ఉంది. ఈ పరికరాన్ని కొనుగోలు చేయడానికి సుమారు రూ.5వేలు ఖర్చవుతుంది. ప్రభుత్వం రాయితీపై వీటిని అందిస్తే ఖర్చు భారం కూడా తగ్గుతుంది.

నాణ్యత నాసి

పరిగి: జిల్లాలో చేపట్టిన మిషన్ భగీరథ పనులు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. ప్రధాన పైప్‌లైన్, సంపులు, ట్యాంకుల నిర్మాణ పనులు టెండర్ ప్రక్రియ ద్వారా చేపడుతుండగా గ్రామాల్లో చేస్తున్న చిన్నచిన్న పైప్‌లైన్ పనులను రూ.5 లక్షల చొప్పున విడదీసి నామినల్‌గా స్థానిక నేతలు, చోటామోటా కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారు. అయితే పనులు దక్కించుకున్న నాయకులు నామమాత్రంగా కాల్వలు తీసి పనులు ముగించేస్తున్నారు. ఇది ఇలాగే సాగితే వేసిన పైప్‌లైన్లు ఏడాది తిరగకముందే ధ్వంసవుతాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భగీరథ పైపులు పైకి తేలడంతో పొలకంపల్లి గ్రామస్తులు ఇటీవల ఆందోళనకు దిగారు.

రూ.1,035 కోట్లతో పనులు..

ఇంటింటికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు జిల్లాలో రూ.1,035 కోట్లు వెచ్చించి ప్రభుత్వం మిషన్ భగీరథ పనులు చేపడుతోంది. ప్రధాన పైప్‌లైన్ పనులతో పాటు గ్రామాల్లో ఇంటర్నల్ పైప్‌లైన్లు వేసి, ట్యాంకుల నిర్మాణం, నల్లా కనెక్షన్ తదితర పనులు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా పరిగి మండల పరిధిలోని జాపర్‌పల్లి శివారులో రూ.350 కోట్లతో నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.


రాఘవాపూర్ శివారులో వంకరటింకరగా అమర్చిన మిషన్ భగీరథ పైప్‌లైన్

135 ఎంఎల్‌డీ(మిలియన్ లీటర్స్ ఫర్‌డే) సామర్థ్యంతో సంపులు నిర్మిస్తున్నారు. ఈ పనులు పూర్తి దశకు చేరుకుంది. దీని నుంచి కొడంగల్ నియోజకవర్గం, చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని నవాబుపేట మండలం మినహా.. జిల్లాలోని 14 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు తాగునీరు అందించనున్నారు. ఇందుకోసం రూ.900 కోట్ల నిధులు వెచ్చిస్తున్నారు. కొడంగల్ నియోజకవర్గం కోసం 23 ఎంఎల్‌డీ సామర్థ్యంతో స్థానికంగా సంపులు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం రూ.135 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ప్రస్తుతం కొడంగల్‌లో సాగుతున్న పనులను మహబూబ్‌నగర్ జిల్లా ఇంజినీర్లు పర్యవేక్షిస్తున్నారు. ఈ పనులు పూర్తైన తర్వాత వికారాబాద్ జిల్లా ఇంజినీర్లకు నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నారు.

నిర్మాణ దశలో ట్యాంకులు...

జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 9.27 లక్షల జనాభా ఉండగా ప్రస్తుతం 10 లక్షలు దాటిందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఒక్కో వ్యక్తికి రోజుకు 100 లీటర్ల చొప్పున నీళ్లు సరఫరా చేస్తామని కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో జిల్లాకు కోటి లీటర్ల నీరు అవసరం. ఇందుకోసం నీటి శుద్ధి చేసే ప్రధాన సంపులతో పాటు జిల్లాలోని మొత్తం 971 ఆవాస ప్రాంతాల్లో 881 మినీ ట్యాంకులు, మరో 40 హైప్రెషర్ ట్యాంకులు నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. వీటికి సంబంధించిన టెండర్లను కూడా ఆహ్వానించారు. ఈ ఏడాది జూన్, జూలై మాసాల్లో మిషన్ భగీరథ పనులు పూర్తికావచ్చని అధికారులు భావిస్తున్నారు.

'నిషా'రెత్తించారు!

▶ మొదటి పేజీ తరువాయి

మాత్రం దాదాపు నాలుగు రెట్లు అదనంగా మందుబాబులు మద్యం తాగేశారు. ధరలు పెరిగినా అమ్మకాలు భారీగా జరగడాన్ని చూసి ఎక్సైజ్ అధికారులు సైతం ఆశ్చర్యపోతున్నారు. గత సంవత్సరం డిసెంబర్ 31న రూ.37 కోట్లకు మించి అమ్మకాలు జరగలేదని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.

ఈ సారి అదనంగా రూ.13 కోట్ల విలువైన విక్రయాలు జరగడం విశేషం. నగర శివారులోని మద్యం దుకాణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని దుకాణాలు కూడా 31వ తేదీన మద్యం ప్రియులతో కిటకిటలాడాయి.

అర్ధరాత్రి వరకు అమ్మకాల్లో జోరు ఏమాత్రం తగ్గలేదు.

డిసెంబర్ 31న అమ్మకాలు

ఐఎంఎల్ కాటన్లు : 93,200

బీర్ల కాటన్లు : 1,12,664

గత ఏడాది, ప్రస్తుత మద్యం అమ్మకాలు ఇలా

	ఐఎంఎల్ కాటన్లు	బీర్ల కాటన్లు	విలువ
డిసెంబర్–2016	5.94 లక్షలు	6.60 లక్షలు	రూ.341 కోట్లు
డిసెంబర్–2017	6.99 లక్షలు	8.45 లక్షలు	రూ.408 కోట్లు

ఒక్కనెలలో రూ.408 కోట్లు

డిసెంబర్ నెలలో అమ్మకాలు గణనీయంగా జరిగాయి. ముఖ్యంగా యువకుల నుంచి బీర్లకు భలే డిమాండ్ కనిపించింది. చాలా దుకాణాల్లో నెలాఖరులో బీర్ల కొరత ఏర్పడింది. దీంతో 'నో బీర్' బోర్డులు అక్కడక్కడా దర్శనమిచ్చాయి. విలువ పరంగా చూస్తే గతేడాదితో పోల్చితే మద్యం అమ్మకాలు 20 శాతం పెరిగినట్లు అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఐఎంఎల్ అమ్మకాలు 17 శాతం పెరగగా.. బీర్ల విక్రయాలు మాత్రం 28 శాతానికి ఎగబాకాయి. 2016 డిసెంబర్‌లో రూ.341 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరగగా.. 2017 డిసెంబర్‌లో ఈ మొత్తం రూ.408 కోట్లకు చేరుకుంది. అంటే రూ.67 కోట్ల విలువైన మద్యాన్ని ఈసారి అదనంగా తాగేశారన్నమాట.

కలెక్టర్‌గా ఉమర్ జలీల్

▶ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జీహెచ్‌ఎంసీలో అదనపు కమిషనర్‌గా పనిచేస్తూ ఐఏఎస్ హోదా సాధించిన జలీల్.. నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. ఆయన స్వస్థలం హైదరాబాద్. ఇదిలావుండగా, రంగారెడ్డి జిల్లాలోప్రొబేషనరీ కలెక్టర్‌గా శిక్షణ పూర్తి చేసుకున్న పమేలా సత్పతిని భద్రాద్రి–కొత్తగూడెంజిల్లాలోని భద్రాచలం రెవెన్యూ డివిజన్ సబ్‌కలెక్టర్‌గా ప్రభుత్వం తొలి పోస్టింగ్ ఇచ్చింది.

ప్రాణం తీసిన నిర్లక్ష్యం

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్లంబర్ మృతి
- స్తంభం ఏర్పాటులో లోపాలతో కరెంట్ షాక్
- వైరు కాలికి తగిలి అక్కడికక్కడే దుర్మరణం

రోజూ కూలీ పనులు చేసుకుని పొట్ట పోసుకుంటున్న ఇద్దరి కుటుంబాల్లో విషాదం నెలకొంది. రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు కూలీలు మరణించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఒక ప్లంబర్‌ను బలిగొనగా.. మరో ప్రమాదంలో మహారాష్ట్రలోని పుణెలో తాపీ మేస్త్రీ మృతిచెందాడు.



చిత్తాపూర్‌లో కృష్ణ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

మంచాల: రెక్కాడితే కానీ డొక్కాడని కూలి... పొట్ట కూటి కోసం వచ్చి కానరాని లోకాలను వెళ్లాడు. గంటల వ్యవధిలోనే విగత జీవిగా పడి ఉండడం చూసి కుటుంబసభ్యులు, బంధువులు తీవ్ర ద్రిగ్భాంతికి గురయ్యారు. అందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మంచాల మండల పరిధిలోని తిప్పాయిగూడ గ్రామానికి చెందిన నౌసు కృష్ణ(37) వృత్తి రీత్యా ప్లంబర్. పక్కనే ఉన్న చిత్తాపూర్ గ్రామంలో భూగర్భ డ్రైనేజీ పనులు చేయడానికి మంగళవారం ఉదయం వచ్చాడు. ప్రభుత్వ పాఠశాల సమీపంలో డ్రైనేజీ మెయిన్ వాల్వ్ నిర్మాణం పనులు చేస్తున్నాడు. వాల్వ్‌కు దగ్గరలోనే విద్యుత్ స్తంభం ఉంది. ఈ స్తంభానికున్న సపోర్టింగ్ వైరును పక్కనే నేలలోకి బిగించి కట్టారు. సాధారణంగా విద్యుత్ స్తంభానికి సపోర్టింగ్ వైరును బిగించేటప్పడు రెండింటికీ మధ్య ఇన్సులేటర్లు వాడతారు. విద్యుత్ స్తంభం నుంచి కరెంట్ సపోర్టింగ్ వైరుకు చేరకుండా ఉండేలా చూడటం ఈ ఇన్సులేటర్ల పని. అయితే విద్యుత్ అధికారులు ఈ స్తంభానికి ఇన్సులేటర్లు వాడకపోవడం వలన సపోర్టింగ్ వైరుగుండా నేలలోకి విద్యుత్ ప్రవాహం జరిగింది. ఆ సమయంలో అక్కడే పనిచేస్తున్న కృష్ణ కాలికి సపోర్టింగ్ వైరు తగిలింది. దానిగుండా విద్యుత్ ప్రవహించి షాక్ తగిలింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో కృష్ణ అక్కడికక్కడే మృతిచెందాడు. పొట్టి కూటి కోసం ఊరు కాని ఊరొచ్చి మృత్యువాత పడ్డాడని మృతుడి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి



విద్యుత్ శాఖ సిబ్బంది బాధ్యత వహించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆందోళనకు దిగారు. విద్యుత్ అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కదలమని మృతదేహాన్ని రోడ్డు మీద పెట్టి ఆందోళనకు దిగారు. వీరి ఆందోళనకు సీపీఎం, టీడీపీ, టీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. దీంతో విద్యుత్ శాఖ ఏడీ శ్యాం ప్రసాద్ వచ్చి పరిశీలించారు. ప్రభుత్వం నుండి రూ.4లక్షలు ఆర్థిక సాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దాంతోపాటు డ్రైనేజీ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ రాంరెడ్డి రూ. లక్ష సాయం అందించడానికి ముందుకొచ్చాడు. మంచాల జెడ్పీటీసీ సభ్యుడు మహిపాల్, విద్యుత్ శాఖ ఏడీ శ్యాం ప్రసాద్ మంచాల సీఐ గంగారాం తలా రూ. పదివేల చొప్పున రూ. 40వేలు అందించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ, జెడ్పీటీసీ మహిపాల్, వివిధ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, చీరాల రమేష్, కె. శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, జంగయ్య, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్‌గౌడ్, జిల్లా నాయకులు గజ్జి ఐలయ్య, మొగిలి వెంకటేష్, పుల్లారెడ్డి, కిషన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఏర్పుల చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కృష్ణ, మల్లేష్, అంకారం కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మృతుడికి భార్య యాదమ్మతో పాటు కూతురు శ్రావణి, కుమారుడు సాయి తేజ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో తాపీ మేస్త్రీ మృతి

కొందుర్గు: పొట్టకూటి కోసం మహారాష్ట్ర వెళ్లిన ఓ యువకుడు శవంగా మారి స్వగ్రామానికి చేరాడు. పునెలో తాపీ మేస్త్రీగా పనిచేస్తున్న జిల్లేడ్‌చౌదరిగూడ మండలం చేగిరెడ్డిఘనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వేపకుచ్చతండాకు చెందిన శంకర్(28) అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. సంక్రాంతి పండగ కోసం ఊరొస్తానని చెప్పి వెళ్లిన వ్యక్తి మంగళవారం శవంగా రావడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వేపకుచ్చతండాకు చెందిన కిష్ట్యా, రుక్కమ్మలకు గోవిందు, శంకర్‌లు కుమారులు. శంకర్ ఉపాధి కోసం తన భార్య కవితతో కలిసి గత పదేళ్లుగా మహారాష్ట్రలోని పుణెకు వెళ్లి అక్కడే తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. పదిరోజుల క్రితం వీరు స్వగ్రామం వేపకుచ్చతండాకు వచ్చి సంక్రాంతి పండుగకు వస్తామని కుటుంబ సభ్యులకు చెప్పి తిరిగి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఈ నెల 31న పునెలో మోటర్‌సైకిల్‌పై వెళ్తూ రోడ్డు ప్రమాదంలో శంకర్ మృతిచెందాడు. అక్కడి పోలీసులు శవపంచనామా నిర్వహించి మంగళవారం మృతదేహాన్ని స్వగ్రామానికి పంపించారు. విషయం తెలుసుకున్న కుటుం బ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడికి భార్యతోపాటు కుమారులు రోహిత్(8), అర్జున్(6) ఉన్నారు.



శంకర్ (ఫైల్)



రోదిస్తున్న కుటుంబ సభ్యులు

డ్రంకన్ డ్రైవ్‌లో 7 మందికి జరిమానా

ధారూరు: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 7 మందికి మంగళవారం వికారాబాద్ జేఎఫ్‌సీఎం కోర్టు రూ. 2,500 చొప్పున జరిమాన విధించింది. ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి ధారూరు పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ధారూరుకు చెందిన బ్యాగరీ శ్రీకాంత్(18), కమ్మరి సాయిరాం(18), వికారాబాద్ మండలం ఎన్కేపల్లి గ్రామానికి చెందిన సీహెచ్ రాజు(30) ధారూరు మండలం అంతారం గ్రామానికి చెందిన ఎర్రగోళ్ల రవి(24), గురుదోట్ల గ్రామానికి చెందిన సభావత్ శివరాం(23), రాంపూర్‌తండాకు చెందిన సభావత్ కిషన్(28), గోదంగూడకు చెందిన ప్యాట శేఖర్(23)లు డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డారు. వీరికి కోర్టు రూ. 2,500 చొప్పున జరిమానా విధించిందని ఎస్సై చెప్పారు.

అనంతగిరిలో ముగ్గురికి...

అనంతగిరి: డ్రంకన్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన ముగ్గురికి కోర్టు మంగళవారం ఒకరోజు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో ముగ్గురికి ఒకరోజు శిక్షతో పాటు, రూ.2వేల జరిమానా విధించిందన్నారు. వీరితో పాటు మరో 5గురికి రూ2వేల చొప్పున జరిమానా విధించారని తెలిపారు.

అదుపు తప్పి కారు బోల్తా

అనంతగిరి: అతివేగంతో ఓ కారు అదుపు తప్పి బోల్తా పడ్డ సంఘటన మంగళవారం ఉదయం పట్టణంలోని ఆర్‌టీఓ కార్యాలయం సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ వైపు నుంచి వికారాబాద్ వైపు వస్తున్న కారు అదుపుతప్పి ఒక్కసారిగా పల్టీలు కొట్టింది. ఈ ఘటనలో అదృష్టవశాత్తు ఎవరికీ గాయాలు కాలేదు. దీనిపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.



బోల్తాపడిన కారు

మైనింగ్‌ను అడ్డుకున్న పోలీసులు

కరన్‌కోట్: తాండూరు మండల పరిధిలోని ఓగీపూర్ గ్రామం సర్వేనెంబర్ 129లోని తన పట్టా భూమిలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా నాపరాతి మైనింగ్ జరుపుతున్నారని గ్రామానికి చెందిన భీమమ్మ గతంలో కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నారు. అయినా ఆ వ్యక్తులు కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి మైనింగ్ కొనసాగిస్తుండటంతో సదరు మహిళ తన కుమారుడు నర్సింలుతో కలిసి మంగళవారం కరన్‌కోట్ పోలీసులను ఆశ్రయించింది. బాధితులతో కలిసి పోలీసులు మైనింగ్ జరుపుతున్న ప్రాంతానికి చేరుకొని మైనింగ్‌ను అడ్డుకుని పనులను నిలిపివేయించారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

మంచాల: ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ యువకుడు దూలానికి ధోతీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున సంఘటన మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు.. ఆరుట్ల గ్రామానికి చెందిన అందోజ్ వేణు గోపాల్‌చారి (27) ఆదిబట్లలోని టీసీఎస్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల దగ్గర బంధువులు చనిపోవడంలో మంగళవారం వారి కుటుంబ సభ్యులు శ్రీశనగండ్ల గ్రామంలో దినవారాలకు వెళ్లారు. ఇంట్లో ఎవరు లేరు. ఇదే అదనుగా భావించి వేణుగోపాల్‌చారి ఇంట్లో దూలానికి ధోతీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తలుపులు తెరిచి ఉండడంలో పక్కింటి వారు వెళ్లి చూడగా వేణుగోపాల్‌చారి దూలానికి విగత జీవిగా వేలాడుతూ కనిపించాడు. వేణుగోపాల్ చారి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.



వేణుగోపాల్‌చారి

పాత నేరస్తుడి అరెస్టు

- వృద్ధ మహిళలే లక్ష్యంగా చోరీలు
- నిందితుడిపై మక్తల్, వనపర్తి, దేవరకద్ర, మహబూబ్‌నగర్‌లో కేసులు

ఆమనగల్లు: జనం రద్దీగా ఉన్న ప్రాంతాలలో వృద్ధ మహిళలను ఎంచుకుని వారికి మాయమాటలు చెప్పి వారి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను అపహరించుకుపోతున్న అంతర్ జిల్లా దొంగను ఆమనగల్లు పోలీసులు పట్టుకున్నారు. పలువురు వృద్ధ మహిళల నుంచి బంగారు ఆభరణాలను అపహరించిన వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామానికి చెందిన చీర్ల ఈశ్వరయ్యను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 6.5 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఆమనగల్లు పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమనగల్లు సీఐ రవీంద్రప్రసాద్ వివరాలు వెల్లడించారు.

వృద్ధ మహిళలే టార్గెట్

వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామానికి చెందిన చీర్ల కృష్ణయ్య ఆమనగల్లు పట్టణంలో గతేడాది జూలై 21న తలకొండపల్లి మండలం నుంచి వచ్చి బాలమైసమ్మ అనే వృద్ధురాలిని కలిశాడు. తాను రాంరెడ్డి కుమారుడినని.. మీరు బాగా తెలుసని మాటలు కలిపి తన తల్లికి



ఆమనగల్లులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రవీంద్రప్రసాద్

మీ మెడలో ఉన్న బంగారు నాను లాంటిదే చేయిస్తానని చెప్పి చూసేందుకు ఆమె దగ్గర్నుంచి తీసుకుని పరారయ్యాడు. బాధిత వృద్ధురాలి ఫిర్యాదు మేరకు ఆమనగల్లు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా ఆమనగల్లు పట్టణంలోని బేకరీలో మంగళవారం ఉదయం అనుమానాస్పదంగా కనిపించిన చీర్ల కృష్ణయ్యను ఆమనగల్లు పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా తాను చేసిన దొంగతనాల గురించి అంగీకరించాడు.

గతంలో పలు కేసుల్లో..

వనపర్తికి చెందిన చీర్ల కృష్ణయ్య వనపర్తి, అడ్డాకుల, మక్తల్, దేవరకద్ర, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడు. 2016 సెప్టెంబర్ 28న నారాయణపేటలో వృద్ధ మహిళ లక్ష్మమ్మ చెవి గంటీలను, 2017 డిసెంబర్ 11న తెల్కపల్లిలో జయమ్మ అనే వృద్ధురాలి మెడలోని బంగారు పుస్తెలతాడును అపహరించుకుపోయాడు. నిందితుడి నుంచి తులంన్నర గంటీలు, రెండు తులాల బంగారు పుస్తెల తాడు, 3 తులాల బంగారు నానును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని మంగళవారం కల్వకుర్తి కోర్టులో హాజరుపరిచారు. దొంగను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన కానిస్టేబుళ్లు షేక్ అబ్దుల్లా, రవీందర్, గురుప్రసాద్‌లను ఆమనగల్లు సీఐ రవీంద్రప్రసాద్ అభినందించారు. విలేకరుల సమావేశంలో ఆమనగల్లు ఎస్సై రామలింగారెడ్డి పాల్గొన్నారు.

వికారాబాద్ | బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

29.6°/15.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం:

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	05 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు:

సహస్ర దీపాలంకరణ, వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి



చేవెళ్ల మండలంలోని పామెన గ్రామంలో రైతులకు శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకృష

చేవెళ్ల: సాగులో రసాయనిక ఎరువులు వాడకం వల్ల జరుగుతున్న నష్టాలు, జీవ ఎరువుల ప్రాముఖ్యత గురించి సీఆర్‌డీఏ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకృష్ణ రైతులకు వివరించారు. చేవెళ్ల మండలంలోని పామెన గ్రామంలో మంగళవారం పరంపరాగత్ కృషి వికాస్ యోజన కార్యక్రమంలో భాగంగా రైతులకు శిక్షణ నిర్వహించారు. సర్పంచ్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాధికారులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులతో ఆయన మాట్లాడారు. రైతులకు రసాయనిక ఎరువుల వల్ల నష్టాలు, జీవ ఎరువుల ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. పచ్చిరొట్ట ఎరువులు, సిరమోన్‌ట్రిప్స్, పసుపు ఎర, డ్రిప్ ద్వారా ఫర్టిలైజర్ అందజేయటం, ఎర పంటలు, అంతర పంటలు, బోర్డర్ పంటలు, వానపాముల ద్వారా ఎరువుల తయారు మొదలైన విషయాలను రైతులకు ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. కూరగాయల పంటలలో మల్చింగ్ విధానం, షెడ్‌నెట్, భూసారాన్ని పరిరక్షిస్తూ తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు ఎలా సాధించాలో రైతులకు తెలియజేశారు. రైతులు అడిగిన పలు సమస్యలకు పరిష్కారాలను సూచించారు. రైతులు కొత్త పద్ధతులను అవలంభిస్తూ అర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాలాల కావేరిమహేశ్వర్‌రెడ్డి, ఏఓ తులసి, ఏఈఓ కుమార్, శివ, రైతులు పాల్గొన్నారు.

రైతుబంధు.. ఎంతో మేలు





శంకర్‌పల్లిలో ధాన్యం నిల్వ చేసుకోవడానికి ఉన్న గోదాం

శంకర్‌పల్లి: పంట ఉత్పత్తులను గోదాంలలో నిల్వ చేసుకుని.. ధర పలికినప్పుడు అమ్ముకోవడానికి వీలుగా ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేకుంటే.. ఎలాంటి రుసుమూ తీసుకోకుండా ఆరు నెలల పాటు పంటల సాగు కోసం వడ్డీలేని రుణాలు అందజేస్తోంది. పంటలను అమ్ముకునేందుకు వెళ్లిన రైతులకు ఏదైనా ప్రమాదం జరిగితే వారి కుటుంబానికి బీమా సౌకర్యం కల్పిస్తుంది. ఈ పథకం గురించి చాల మంది రైతులకు తెలియక పోవడంతో ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనం పొందలేక పోతున్నారు.

పథకం అమలు ఇలా..

రైతుబంధు పథకం అంటే రైతు పండించిన పంటను మార్కెట్ యార్డుకు తరలించి సరియైన ధర రావడం లేదని భావిస్తే గోదాముల్లో మూడు నెలల పాటు నిల్వ ఉంచుకోవచ్చు. ఎలాంటి రుసుమూ తీసుకోరు. మార్కెట్‌లో ధాన్యానికి ఆ రోజు ఉన్న ధరకు 75శాతం డబ్బు అప్పుగా తీసుకునే సౌకర్యం ఉంది. సుమారు రూ.2 లక్షల వరకు అప్పు పొందవచ్చు.

- మార్కెట్ కమిటీ వారు ఇచ్చిన అప్పుకు వడ్డీ లేకుండా మూడు నెలల్లో తిరిగి చెల్లించవచ్చు.
- 180 రోజుల నుంచి 270 రోజుల వరకు మార్కెట్ యార్డులో ధాన్యం నిల్వ ఉంచుకోవచ్చు. మూడునెలల దాటితే 12శాతం వడ్డీ చెల్లించాలి.
- రైతులు నిల్వ ఉంచిన ధాన్యాన్ని ఎలుకలు పందికొక్కులు మరో విధంగా నష్టం జరిగితే మార్కెట్ కమిటీ నుంచి నష్టపరిహారం పొందవచ్చు.
- మద్దతు ధర వస్తుందని భావిస్తే మూడునెలల్లోపు ఎప్పుడైనా ధాన్యం అమ్ముకునే వెసులుబాటు ఉంటుంది.
- రైతులు పండించిన పంటను మార్కెట్‌కు తీసుకువస్తున్న తరుణంలో ఏదైనా అనుకొని ప్రమాదం జరిగితే రైతులకు మార్కెట్ కమిటీ నుంచి రూ.లక్ష ప్రమాద బీమా పొందే అవకాశం ఉంది. పూర్తిగా అంగవైకల్యం ఏర్పడితే రూ.75వేలు, పాక్షిక అంగవైకల్యానికి రూ.25వేలు అందజేస్తుంది. హమాలీలు, దడ్వాయిలు కూడా రైతుబంధు పథకం ద్వారా రూ.25వేల నుంచి రూ.లక్ష వరకు బీమా పొందవచ్చు.
- దాన్యాన్ని మార్కెట్‌కు తరలిస్తుండగా, తరలించిన తరువాత మార్కెట్ ప్రాంతంలో ప్రమాదం జరిగితే అదే రోజు బీమా డబ్బులు చెల్లిస్తారు.
- రెతు పండించిన అన్ని రకాల పంటలను గోదాములో దాచుకోవచ్చు.
- పథకం వర్తించాలంటే రైతు తాను పండించిన ధాన్యాన్ని వరుసగా మూడుసార్లు ఆయా మార్కెట్ యార్డుల్లో అమ్మినట్లు తక్‌పట్టీ కలిగి ఉండాలి.
- ఒక క్వింటాలు నుంచి ఎంత ధాన్యం అమ్మినా పథకం వర్తిస్తుంది.

ఎండీఆర్‌టీకి అర్హత సాధించిన అనిల్‌కుమార్

ఎల్‌బీనగర్: ఎల్‌ఐసీ చైతన్యపురి బ్రాంచిలో ఏజెంట్‌గా పనిచేస్తున్న డి.అనిల్‌కుమార్ 2017లో ఉత్తమ వ్యాపారం నిర్వహించినందుకుగాను అమెరికాలో జరగనున్న అంతర్జాతీయ స్థాయి మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ (ఎండీఆర్‌టీ) సమావేశానికి అర్హత సాధించారు. మంగళవారం బ్రాంచి కార్యాలయంలో ఎల్‌ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.శీనయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ దొరస్వామినాయుడు అనిల్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెంట్‌లు వ్యాపార అభివృద్ధిని సాధిస్తూనే పాలసీదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.



అనిల్‌కుమార్‌ను సత్కరిస్తున్న దొరస్వామినాయుడు, ఏజెంట్లు

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	150	170

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.



కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

విద్యా హక్కు చట్టంలో సవరణలు చేయాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వెంకటరత్నం తదితరులు

బంట్వారం(వికారాబాద్): విద్యా హక్కు చట్టంలో సవరణలు చేయాల్సిన అవసరం ఉందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్. వెంకటరత్న అన్నారు. సంఘం 2018 క్యాలెండర్‌ను కోట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో చట్టటం వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు సాధించలేక పోయిందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పటిష్టంగా అమలుచేయాలని డిమండ్ చేశారు. చట్టంలో సవరణ చేసి 3 నుంచి 18 ఏళ్ల విద్యార్థులకు వర్తింపజేయాలన్నారు. సవరణతో పదో తరగతి తర్వాత పేద విద్యార్థులకు ఆర్థికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకుడు మల్లేశం, ఎంఈఓ చంద్రప్ప, సంఘం కోట్‌పల్లి మండల అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు బుచ్చయ్య, శోభారాణి, రాములు, నర్సింలు, అర్చన, మంజుల, నరేందర్, రామకృష్ణ, వెంకటయ్య, మునికుమార్, విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పీఈటీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



పీఈటీ సంఘ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ

అనంతగిరి(వికారాబాద్): జిల్లా వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారి రేణుకాదేవి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాజేందర్, ఉపాధ్యక్షుడు నర్సింలు, జాయింట్ కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, కిష్టయ్య, శివప్రసాద్, సరోజ, రాజారెడ్డి, హన్మంతు, లాలు, తదితరులు పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ, సంఘ సభ్యులు

వికారాబాద్ అర్బన్: భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలతో కూడిన విద్యను అందించాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాధికారి రేణుక అన్నారు. తపస్ ఉపాధ్యాయ సంఘం 2018 క్యాలెండర్‌ను డీఈఓ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్య బోధించాలన్నారు. అనంతరం తపస్ జిల్లా అధ్యక్షుడు జాక వెంకటేషం మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలుచేయాలన్నారు. అంతకుముందు ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. బదిలీలు చేపట్టి విద్యారంగాన్ని కాపాడాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలుచేయాలన్నారు. దీర్ఘకాలికంగా పరిష్కారం కాని సమస్యలను వెంనటే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, రాష్ట్ర సభ్యులు ప్యాట మల్లేశం, వసుంధర, జిల్లా సభ్యులు మహేంద్ర బహదూర్, సంతోష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని కష్టాలూ ఐకేపీ ఉద్యోగులకే!



మంత్రి జూపల్లికి వినతి పత్రం ఇస్తున్న ఐకేపీ ఉద్యోగులు(ఫైల్)



నిరసన వ్యక్తం చేస్తున్న ఐకేపీ ఉద్యోగులు

- పరిష్కారానికి నోచుకోని సమస్యలు
- 60 రోజులు నిరవధిక సమ్మె చేసినా ఫలితం శూన్యం
- చాలీచాలని వేతనాలతో అవస్థలు

యాలాల(తాండూరు):

గ్రామాల్లోని మహిళలను ఏకతాటిపై తీసుకొచ్చి, వారికి పొదుపు చేయడం, దీంతోపాటు ఆర్థికంగా నిలదొక్కుకునేలా అవగాహన కల్పించడానికి ఇందిరా క్రాంతి పథకాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ప్రతి నెలా పొదుపుతో పాటు బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ఐకేపీని నెలకొల్పింది. ఇక్కడి వరకు బాగానే ఉన్నా వాటిలో పనిచేస్తున్న ఐకేపీ ఉద్యోగులు అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్ల విషయంలో ప్రభుత్వాలు చిన్నచూపునకు గురిచేశాయి. దీంతో వారి జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాగా మారాయి. తాము ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వేతనాల పెంపులో చర్యలు తీసుకోవాలని ధర్నాలు, నిరసనలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో ఐకేపీ ఉద్యోగులు తీవ్ర నిరాశలో కొట్టుమిట్టాడుతున్నారు. పదిహేనేళ్ల నుంచి సుమారు రూ.1500 వేతనంతో నెట్టుకొస్తున్న ఈ ఉద్యోగులు తమ జీవితాల్లో మార్పు ఉండదా అని ప్రశ్నిస్తున్నారు.

జిల్లాలో..

జిల్లాలోని 18 మండలాల్లో ఐకేపీ కార్యాలయాలు ఉన్నాయి. అకౌంటెంట్లు–17, కంప్యూటర్ ఆపరేటర్లు–14, అటెండర్లు–17, జిల్లాస్థాయి సిబ్బంది–4 విధులు నిర్వహిస్తున్నారు. ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న ఏపీఎంలు, సీసీలకు నెలవారీ వేతనాలను ఇస్తున్నప్పటికీ తమ విషయంలో మాత్రం ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని భావిస్తున్నారు. పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తున్న తమకు వేతనాలను పెంచాలనే ఉద్దేశంతో గతేడాది రెండు పర్యాయాలు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ విషయంలో ప్రభుత్వం సమస్య పరిష్కరిస్తానని చెప్పినప్పటికి నేటికీ అమలు కాలేదు.

ఫలితం ఇవ్వని సమ్మె!

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐకేపీ ఉద్యోగులు గతేడాది రెండు పర్యాయాలు సమ్మె చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని సిబ్బంది ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తమ జీతాలను పెంచాలనే డిమాండ్‌తో గతేడాది ఆగస్టు 15 నుంచి సెప్టెంబరు 16 వరకు, మళ్లీ అక్టోబరు 13 నుంచి డిసెంబర్ 04 వరకు నిరవధిక సమ్మె చేశారు. సమ్మెలో భాగంగా మంత్రి జూపల్లి ఇంటిని ముట్టడించారు. రోడ్లపై వంటావార్పులతో నిరసన వ్యక్తం చేశారు. అయినప్పటికీ వారి సమస్యలు అపరిష్కృతంగానే మిగిలిపోయాయి.

తక్కువ వేతనాలతో అవస్థలు



ఐకేపీలో పదిహేనేళ్లుగా చాలీచాలని వేతనాలతో అష్టకష్టాలు పడుతున్నాం. ప్రభుత్వం మిగితా శాఖల విషయంలో సానుకూలంగా వ్యవహరించి వరాలు కురిపిస్తోంది. కానీ ఐకేపీ ఉద్యోగులను పట్టించుకోవడంలేదు. మాపై వివక్ష ధోరణి వీడి, తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

– నసీమా బేగం, అకౌంటెంట్, పరిగి

ప్రభుత్వ హామీని అమలుచేయాలి



సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ ఉద్యోగులంతా రెండు పర్యాయాలు రోడ్లపైకి వచ్చాం. తమ విషయంలో సానుకూలంగా ఉన్నామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు నేటికీ సమస్యలు పరిష్కరించడంలేదు. ఈ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలుచేయాలి. తమ సమస్యల పట్ల ప్రభుత్వం వివక్ష ధోరణి వీడనాడాలి.

– వడ్ల చిరంజీవీ, అకౌంటెంట్, ఐకేపీ

మంత్రికి పలువురి శుభాకాంక్షలు

అనంతగిరి(వికారాబాద్): రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డికి హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో ఇన్‌చార్జి జేసీ సంధ్యారాణి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా రవాణాధికారి..

మంత్రి మహేందర్‌రెడ్డికి జిల్లా రవాణా శాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ పూలబొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మార్కెట్ కమిటీ చైర్మన్..

వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు నరోత్తంరెడ్డి ఎమ్మెల్యే సంజీవరావు సమక్షంలో మంత్రి మహేందర్‌రెడ్డిని కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న ఇన్‌చార్జి జేసీ



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా రవాణాధికారి



పంచ్ పడితే పతకమే!

- ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో రాణిస్తున్న తెలుగుతేజం
- సూపర్ బాక్సింగ్ లీగ్‌లో ఉత్తమ ప్రతిభ
- దేశసేవ చేస్తూనే క్రీడల్లో రాణిస్తున్న జవాన్
- ఒలింపిక్స్ పతకమే లక్ష్యమంటున్న వెంకటేశ్వర్లు


సాధించిన పతకాలతో వెంకటేశ్వర్లు..

ఎక్కడో మారుమూల తండాలో పుట్టిన ఆ యువకుడు అంతర్జాతీయ స్థాయి బాక్సర్‌గా ఎదిగాడు. దేశసేవ కోసం సైనికుడైనా.. తాను నేర్చుకున్న బాక్సింగ్‌ను వదల్లేదు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండలం డొక్కలబావి తండాకు చెందిన సఫావత్ వెంకటేశ్వర్లు ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మన రాష్ట్రానికి పతకాల పంట పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

- తిరుమలగిరి నుంచి అశోక్

ఆర్మీలో పనిచేస్తూనే..

నల్లగొండలోని మార్కోని ఐటీఐ కళాశాలలో చదువుతున్న సమయంలోనే బాక్సింగ్ వైపు మళ్లాడు వెంకటేశ్వర్లు. అప్పట్లో వన్‌టౌన్ ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న జిలానీ.. వెంకటేశ్వర్లుకు అండగా నిలిచారు. చదువుకు అవసరమైన పుస్తకాలతోపాటు, బాక్సింగ్ కోచింగ్‌కు అన్ని విధాలా సాయం చేశారు. దీంతోపాటు మల్లేష్ మాస్టర్ వద్ద కోచింగ్‌తో మిషన్ ఆన్ రింగ్‌గా మారాడు. వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు గెలిచే స్థాయికి ఎదిగాడు. రెండుసార్లు ప్రొఫెషనల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ చాంపియన్ అయిన అమీర్‌ఖాన్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నాడు వెంకటేశ్వర్లు. రక్షణ శాఖలో జవాన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు, సెలవుల్లో బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటూ వివిధ వేదికలపై రాణిస్తున్నాడు.

అంతర్జాతీయ స్థాయికి..

- ఇటీవల ఢిల్లీలో జరిగిన సూపర్ బాక్సింగ్ లీగ్‌లో 57.5 కేజీల కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించాడు. సినీనటులు సునీల్‌శెట్టి, రాణాల బాహుబలి బాక్సింగ్ టీమ్‌లో దక్షిణ భారతదేశం నుంచి ప్రాతినిథ్యం వహించిన ఏకైక ఆటగాడిగా గుర్తింపు పొందాడు.
- మూడుసార్లు ఆలిండియా నేషనల్ చాంపియన్ షిప్‌లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. 2013లో తమిళనాడు కాట్‌పాడ్‌లో సౌత్‌జోన్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ పొందాడు.
- వెస్ట్‌బెంగాల్ దుర్గాపూర్‌లో జరిగిన ప్రెసిడెంట్ కప్‌లో ప్రతిభ చూపాడు.



ప్రొఫెషనల్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి 30 వరకు బ్యాంకాక్‌లో 52 కేజీల విభాగంలో జరిగే ట్రైనింగ్ కమ్ ఫైట్‌కు అర్హత సాధించాడు వెంకటేశ్వర్లు. ఈ పోటీల్లో దేశం తరపున కేవలం ఇద్దరికి మాత్రమే చోటు దక్కింది. వెంకటేశ్వర్లు ట్రైనింగ్ కమ్ ఫైట్‌లో విజయం సాధించాలని ఆశిద్దాం.



అందని ద్రాక్ష!

“ద్రాక్ష అధికంగా సాగయ్యే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ముఖ్యంగా ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో విస్తృతంగా పండించే వారు. అయితే కొన్నేళ్లుగా రైతులు ద్రాక్ష సాగుకు దూరంగా జరుగుతూ వస్తున్నారు.

ఐదారేళ్ల క్రితం వరకు ఇక్కడి ద్రాక్షను విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు. ఇప్పుడు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రాష్ట్రంలో గణనీయంగా తగ్గిపోయిన ద్రాక్ష సాగు.. సంక్రాంతి తర్వాత మార్కెట్‌లోకి మహారాష్ట్ర సరుకు

గజ్వేల్ నుంచి యెన్నెల్లి సురేందర్:

తెలంగాణలో ద్రాక్ష సాగుకు ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాలే ఆధారం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా కొంత విస్తీర్ణం సాగయ్యేది. మొత్తంగా యేటా 50వేల ఎకరాలకుపైగా తోటలు సాగులోకి వచ్చేవి. ప్రత్యేకించి ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం ద్రాక్ష సాగులో సింహభాగాన్ని ఆక్రమించేది. విదేశాలకు ఎగుమతి చేసే సీడ్‌లెస్ థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు ఈ ప్రాంత రైతులు ప్రధానంగా సాగుచేసేవారు. విదేశాలకే కాకుండా కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కూడా ద్రాక్ష ఎగుమతయ్యేది. కానీ ఈ ఏడాది దిగుమతి చేసుకోవాల్సిందే.

మహారాష్ట్ర నుంచి ‘ద్రాక్ష’..

మహారాష్ట్రలో జనవరి మొదటి వారం నుంచి తోటలు కోతకు వస్తుంటాయి. తెలంగాణ జిల్లాల్లో ఫిబ్రవరి చివరి వారంలో కోతకు వస్తాయి. ఒకవేళ ఇక్కడ అడపాదడపా థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు సాగు చేసినా అవి గోళీల్లా గుండ్రంగా ఉంటాయి. కానీ మహారాష్ట్రలో సూపర్ సొనాక, మానిక్‌చమన్ లాంటి రకాలు చిటికన వేలు ఆకారంలో ఉండి మార్కెట్‌లో వినియోగదారుల్ని బాగా ఆకర్షిస్తున్నాయి. వీటి దెబ్బకు మన ద్రాక్ష తట్టుకోలేదు.

గణనీయంగా పడిపోయిన సాగు విస్తీర్ణం

2007, 2008 సంవత్సరాల్లో వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా కోట్లల్లో నష్టపోయిన రైతులు ద్రాక్ష సాగంటేనే జంకే పరిస్థితి నెలకొన్నది. తెలంగాణలో అప్పట్లో 50,000 ఎకరాలకుపైగా ద్రాక్ష తోటలు సాగులోకి వస్తే... ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లా, రంగారెడ్డి జిల్లా కలుపుకొని వెయ్యి ఎకరాలు కూడా సాగులోకి రావడం లేదు. ద్రాక్షతోటల స్థానంలో కాస్త లాభసాటిగా ఉండే కూరగాయల సాగుపై దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత మహారాష్ట్ర సరుకు మార్కెట్‌లోకి వచ్చే అవకాశముంది. ఈ ఏడాది కిలో ధర రూ.60 వరకు పలకనుందని అంచనా.

‘ఉదాహరణకు గజ్వేల్ నియోకవర్గంలో 2008లో **1500** ఎకరాల్లో ద్రాక్ష సాగులో ఉండగా అది 2009, 2010లో **150** ఎకరాలకు తగ్గిపోయింది. 2013–14లో **40** ఎకరాలకు పడిపోయింది. ప్రస్తుతం కూడా అదే పరిస్థితి నెలకొన్నది. ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తంగా చూస్తే సాగులో ఉన్నది వంద ఎకరాల్లోపే. ఇక్కడ తొమ్మిదేళ్లక్రితం మూడు వేల ఎకరాల్లో ‘ద్రాక్ష’ సాగైంది.

2006 వరకు ఓకే.. ఆ తర్వాతే..

ఎకరా ద్రాక్ష తోట సాగు చేయాలంటే పదేళ్ల క్రితం కూలీలు, ఎరువులు, ఫంగీసైడ్స్, ఇతర అవసరాలు కలుపుకొని రూ. రెండు లక్షల వరకు పెట్టుబడి అయ్యేది. ప్రస్తుతం ఇది రెట్టింపైంది. ఇంత భారీ పెట్టుబడి పెట్టినా 2006 వరకు రైతులు లాభాలే గడించారు. 2007 నుంచి ద్రాక్ష తోటల సాగుకు సంబంధించి సీను ఒక్కసారిగా మారిపోయింది. ద్రాక్షతోటలు సాధారణంగా జనవరి రెండో వారం నుంచి ఏప్రిల్ నెలలో కోతకు వస్తుంటాయి. ఈ క్రమంలో 2007, 2008 సంవత్సరాల్లో సరిగ్గా కోతల సమయాల్లోనే అకాల వర్షాలు కురిశాయి. 2008లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. మార్చి 23 నుంచి 31 వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఈ పరిణామం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు మండలాల్లోనే కాకుండా రాష్ట్రంలో సాగవుతున్న ద్రాక్ష తోటలకు ఫంగస్ సోకి పళ్లన్నీ విషతుల్యమయ్యాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

మహారాష్ట్రలో ప్రభుత్వం అండ..

మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి ద్రాక్ష రైతులను ప్రోత్సహిస్తున్నది. కొత్తగా ద్రాక్ష సాగుకు సిద్ధమయ్యే రైతులకు బ్యాంక్ రుణం, ఫంగీసైడ్స్, ఫెస్టిసైడ్స్, ఆధునిక పరికరాలు, పందిరి అల్లడానికి వైరు, డ్రిప్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నది. ఒక వేళ రైతులు నష్టపోతే ఎకరాకు రూ. లక్ష వరకు పరిహారాన్ని అందిస్తున్నది. అంతేకాకుండా బ్యాంకుల్లో పంట రుణాలను రెన్యూవల్ చేస్తున్నది. వీటన్నింటికి తోడు రైతులకు మంచి మార్కెటింగ్ సౌకర్యాన్ని సైతం కల్పిస్తోంది.

ఛీర్స్.. ఫ్రెషర్స్



బర్కత్‌పురాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ (నిఫ్ట్) ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. విద్యార్థినిలు ఆటాపాటలతో సందడి చేశారు. డ్యాన్స్‌లతో అదరగొట్టారు. డైరెక్టర్ ఎల్.విశాలక్షి, యాంకర్ ప్రదీప్తి తదితరులు పాల్గొన్నారు.

– హైదరాబాద్



సేవే జీవితం

తమిళనాడు మాజీ గవర్నర్ రోశయ్య చేతులమీదుగా డాక్టరేట్ అందుకుంటున్న రాధా

'సేవకే నా జీవితం అంకితం. అనాథలు, అభాగ్యులు, పేదలను ఆదుకోవడమే నా లక్ష్యం' అని చెప్పారు అలనాటి సినీ నటి రాధా కె.ప్రశాంతి. ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా యూనివర్సల్ థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ (యూఎన్‌ఏ) ఇటీవల డాక్టరేట్ అందజేసింది. ఈ సందర్భంగా ఆమె 'సాక్షి'తో పంచుకున్న విశేషాలు ఆమె మాటల్లోనే...

– సాక్షి, హైదరాబాద్

నా బాల్యమంతా ఒడిశాలో గడిచినా జీవితమంతా హైదరాబాద్‌తో ముడివేసుకుంది. నగరానికి వచ్చి చలనచిత్ర పరిశ్రమలో అడుగుపెట్టాను. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నాను. వందకు పైగా సినిమాల్లో నటించాను. కుటుంబ బాధ్యతలు స్వీకరించాక గ్యాప్ తీసుకున్నాను. ఇప్పుడు సామాజికవేత్తగా సమాజానికి నావంతు సహాయం చేస్తున్నాను. నా జీవితాన్ని సేవకే వెచ్చిస్తాను. పేదలు, అభాగ్యులను ఆదుకుంటాను. ఇంకా ఎంతో సేవ చేయాలనే సంకల్పంతో ఉన్నాను. నా సేవలకు గుర్తింపుగా యూనివర్సల్ థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ (అమెరికా) డాక్టరేట్ ఇచ్చింది. ఇది నా బాధ్యతను మరింత పెంచింది. 2014లో కేంద్రప్రభుత్వం స్త్రీశక్తి పురస్కారం అందజేసింది.

మళ్లీ వస్తా..

మంచి పాత్రలు దొరికితే సినిమాల్లో నటిస్తాను. ప్రస్తుతం ఒక టీవీ సీరియల్, సినిమాలో నటిస్తున్నాను. మూడేళ్లుగా సేవా కార్యక్రమాలతో బిజీగా గడిపాను. ఇదంతా పురస్కారాల కోసం చేయలేదు. మనకు ఉన్నదాంట్లో ఎంతో కొంత సహాయం చేయాలనే సంకల్పంతో సామాజిక సేవ చేస్తున్నాను. – రాధా



పంటకు పుష్కలంగా నీరు



పరిగి: గతంలో కరెంట్ ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూసేవాళ్లం. కరెంట్ వచ్చాక రాత్రి పగలు తేడా లేకుండా కాపలా కాసి నీరందించేవాళ్లం. కాని ప్రస్తుత ప్రభుత్వం నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంతో అవసరమున్నప్పుడు పంటలకు నీరందిస్తున్నాం. పైగా పగటి పూటనే పనులు ముగిస్తున్నాం. పంటకు పుష్కలంగా నీరంది బాగా పండుతాయి. నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం.

– రాములు, రైతు పాలేపల్లి, దోమ మండలం



కరెంట్ కష్టాలు.. హుష్‌కాకి

'నిరంతరం విద్యుత్'కు నిరాజనం

- సాగు.. ఇక పండుగే
- తీరిన రాత్రి వెతలు
- రైతుల్లో హర్షాతిరేకాలు

రైతుల ముఖాల్లో చిరునవ్వులు.. 'నిరంతరం విద్యుత్'కు నిరాజనాలు.. ఇన్నాళ్లుగా పడిన కరెంట్‌కష్టాలు తీరినందుకు సంబురపడుతున్నారు. సాగు పండుగలా సాగనుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 24 గంటల పాటు కరెంట్ అందించడం హర్షదాయకమని పలువురు అభిప్రాయపడుతున్నారు. మంగళవారం సాక్షి బృందం క్షేత్రస్థాయికి వెళ్లి నిరంతరం విద్యుత్ సరఫరా గురించి రైతులను పలుకరించగా సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రైతుల కోసం ఆలోచించింది వైఎస్ఆర్ తరువాత ప్రస్తుత ముఖ్యమంత్రేనని కొనియాడారు. చాలా తరువాత రైతులకు మంచి రోజులు వచ్చాయని అన్నారు. కేసీఆర్ నిర్ణయంతో వ్యవసాయం రంగం మరింత అభివృద్ధి చెందుతుందని, రైతులు ఆర్థికంగా లభాపడుతారని అన్నారు. ఫలితం రాష్ట్రం, దేశం ప్రగతి బాటలో నడుస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.


రాత్రి వెతలు తీరినట్లే...



పరిగి: ఇప్పటి వరకు ఉన్న వెత్తలన్నీ తీరినట్లే.. కొన్ని సందర్భాల్లో 9 గంటలు, కోత ఉన్న సమయంలో ఏడు గంటలు, ఇంకా కొన్ని సందర్భాల్లో ఐదు గంటల కరంటు సరఫరా చేశారు. దీంతో రాత్రి సమయంలో వచ్చే నాలుగు గంటల కరెంటు కోసం పొలాల వద్ద పడిగాపులు కాసే వారం. ఫలితంగా అనేక మంది రైతులు పొలాల వద్ద విద్యుత్ ప్రమాదాలకు గురి అయ్యారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం. ఎంతో ఆనందంగా ఉంది. రాత్రి వేళ పొలాలకు వెళ్లే అవస్థలు తప్పాయి.

– చెన్నయ్య, అంగడి చిట్టెంపల్లి, పూడూరు మండలం

భూగర్భ జలాలపై ప్రభావం



ధారూరు: నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తే భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం పొంచి ఉంది. రాత్రివేళ కాకుండా పగటి వేళ 12 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తే సరిపోతుంది. అరకొరగా ఉన్న విద్యుత్ సిబ్బంది అటోమెటిక్ స్టార్టర్లను తొలగించలేని పరిస్థితి ఉంది. స్టార్టర్‌ను ఆన్ చేసి రైతు ఇంటి వెళితే నీరు వృథా అయ్యే వీలుంది. ప్రభుత్వం పునరాలోచించి రైతుల కోరిక మేరకు పగలు మాత్రమే కరెంట్ సరఫరా చేస్తే సరిపోతుంది.

– ప్రవీణ్‌గౌడ్, ఉత్తమ రైతు, ధరూరు



ధారూరు: వరినారుకు నీరు పారిస్తున్న ఉత్తమ రైతు ప్రవీణ్‌గౌడ్

ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించుకోవాలి



పరిగి: ఇప్పటి వరకు రాత్రివేళ కరెంట్ సరఫరా అయినందున ఆటోమెటిక్ స్టార్టర్లు అవసరమయ్యాయి. వాటికి అనుమతి లేకున్నా రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకుని చూసిచూడనట్లు వ్యవహరించాం. ఇప్పుడు నిరంతర విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పగటిపూట కరెంటే సరిపోతుంది. ఇంకా ఆటోమేటిక్ స్టార్టర్లు కొనసాగిస్తే నీరంతా వృథా అయి భూగర్భ జలాలు తగ్గిపోతాయి. దీంతో భవిష్యత్తులో రైతులకే నష్టం జరుగుతుంది. ఈ విషయాన్ని రైతులు దృష్టిలో ఉంచుకుని ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించాలి.

– ఏఈ, రాంచందర్, పరిగి

సమయం ఆదా అవుతోంది



తాండూరు రూరల్: రైతులకు మంచి రోజులు వచ్చాయి. గతంలో ఏడు గంటల విద్యుత్ సరఫరా విధించడంతో రాత్రి వేళ నీరు పెట్టేందుకు ఇబ్బందులు పడ్డాం. ప్రస్తుతం నిరంతరం కరెంట్ ఇవ్వడంతో ఉదయం వేళే ఉల్లిపంటకు నీరు పెడుతున్నాం. సమయం ఎంతో ఆదా అవుతోంది. 24 గంటల కరెంట్ వలన ఎప్పుడైన పొలానికి వెళ్లి నీరు పెట్టుకోవచ్చు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

–వెంకటప్ప, రైతు, మిట్టబాసుపల్లి గ్రామం

నిర్ణయం మంచిదే కానీ..



కరన్‌కోట్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోరి నిరంతర విద్యుత్ సరఫరా చేయడం మంచిదే. గతంలో రాత్రి సమయంలో పొలం గట్ల వెంట నీరు పారబెట్టి చలికి వణికిపోయేవాళ్లం.అలాగే విషపు పురుగుల బాధ ఉండేది. నిరంతర విద్యుత్ వల్ల మాకు కష్టాలు తప్పాయి. ప్రస్తుతం రైతుకు వీలు దొరికిన సమయంలో పొలానికి వెళ్లి నీరు పారబెట్టే అవకాశం కల్పించడం సంతోషించదగ్గ విషయం. కానీ భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదము వుంది. నిరంతరం 12 గంటలు పాటు నాణ్యమైన విద్యుత్ ఇస్తే చాలని నా అభిప్రాయం.

ఆటోమెటిక్ స్టార్టర్‌ను తొలగించాను..

తాండూరు: ప్రభుత్వం 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయడం రైతులకు మేలు జరిగింది. విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందోనని ఆటోమెటిక్ స్టాటర్‌ను బిగించారు. ఇప్పుడు ఆ అవసరం లేదు. అందు కోసం ఆటోమెటిక్ స్టార్టర్‌ను తొలగించాను.

– ఆవుల కిష్టప్ప, రైతు, కాశింపూర్



హమ్మయ్య.. కష్టాలు తీరాయి



కొడంగల్ రూరల్: నిరంతర విద్యుత్ సరఫరాతో కష్టాలు తీరనున్నాయి. ఇంటి పనులు చూసుకుంటూ సమయం దొరికినప్పుడు పొలానికి వెళ్లి నీరు పారించేందుకు వీలు కలిగింది.నాలుగు ఎకరాలలో వరి పంట వేయడానికి భూమిని చదునుచేస్తున్నాను. ఇంతకుముందు వంతుల వారీగా కరెంటు విడిచేవారు. ఎప్పుడు కరెంటు వస్తుందోనని ఎదురుచూడాల్సి వచ్చేది. ప్రస్తుతం ప్రభుత్వం అందించే నిరంతర విద్యుత్ సరఫరాతో రైతుల కష్టాలు తీరాయి.

– ముత్యంగారి కిష్టప్ప రైతు, హస్నాబాద్

చాలా సంతోషంగా ఉంది

కొడంగల్ రూరల్: వీలు దొకిన సమయంలో పొలానికి వెళ్లి పంటకు నీరందించే వీలు కలిగింది. ఎకరా పొలంలో వరి, అర ఎకరా పొలంలో ఉల్లిగడ్డ వేశాను. నిరంతర విద్యుత్ సరఫరాతో ఎంతో సంతోషంగా ఉంది. గతంలో కరెంట్ కోసం ఎదురుచూసి, కరెంటు రాగానే కుటుంబంలో ఎవరో ఒకరం పొలానికి నీరు పెట్టేవారిమి. ప్రస్తుతం అలాంటి ఇబ్బందులు లే కుండా చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. – జక్కంపల్లి సాయప్ప, లక్ష్మీపల్లి, కొడంగల్





సిల్క్ షో

గ్రామీణ హస్తకళా వికాస్ సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం, సంక్రాంతిని పురస్కరించుకొని శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగమమ్‌లో సిల్క్ ఎక్స్‌పో ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో డిజైనరీ చీరలు, సూట్స్, డ్రెస్ మెటీరియల్స్ అందుబాటులో ఉన్నాయి. ఈనెల 6 వరకు ఉదయం 10గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుంది. ప్రవేశం ఉచితం.

– సాక్షి, హైదరాబాద్



సందడి.. సరదా

నుమాయిష్ జోష్‌ఫుల్‌గా సాగుతోంది. సందర్శకుల సందడి ప్రారంభమైంది. మొదటిరోజు 5వేల మంది, మంగళవారం రెండోరోజు 10వేల మంది హాజరైనట్లు ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు పి.నరోత్తమ్‌రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 15వరకు కొనసాగనున్న ఈ ఎగ్జిబిషన్‌లో వివిధ రాష్ట్రాల ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. స్టాళ్ల నిర్మాణ పనులు చకచకా కొనసాగుతున్నాయి. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన బుల్లి ట్రైన్ సందర్శకులను ఆకట్టుకుంటోంది.

– హైదరాబాద్



వికారాబాద్ | బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

జాతీయ వైద్య కమిషన్ బిల్లుపై నిరసన


ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న వైద్యులు

తాండూరు టౌన్: భారత వైద్య మండలి స్థానంలో కేంద్ర ప్రభుత్వం త్వరలో తీసుకురానున్న జాతీయ వైద్య కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ తాండూరులోని ఆస్పత్రుల బంద్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టబోతున్నందుకు నిరసనగా వైద్యులు బ్లాక్‌డే పాటించారు. అనంతరం తాండూరు ఆర్డీఓ వేణుమాధవ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొత్తగా రానున్న బిల్లు వల్ల వైద్య వృత్తితో ఏమాత్రం సంబంధంలేని, అవగాహన లేని వారు వైద్యరంగంపై అజమాయిషీ చేసేందుకు ఆస్కారం ఉందన్నారు. వైద్య కోర్సులకు సంబంధించి ఇష్టానుసారంగా ఫీజులు పెంచి విద్యను వ్యాపారంగా మార్చారన్నారు. భారత వైద్య మండలిలో ఉన్న పలు లోపాలను సరిదిద్ది అదే బిల్లును కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. కొత్త బిల్లు అమలుపై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మల్లికార్జున్, ఆనంద్ కుమార్‌రెడ్డి, సమీవుల్లా పాల్గొన్నారు.

'సీపీఎస్ రద్దు - ధర్మదీక్ష'కు మద్దతు

పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

యాలాల(తాండూరు): సీపీఎస్ రద్దు కోసం ఈనెల 7న చేపట్టనున్న ధర్మదీక్షకు పీఆర్‌టీయూ టీఎస్ పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి అన్నారు. ఎమ్మార్సీ కార్యాలయంలో పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయనతో పాటు ఎంపీపీ సాయన్నగౌడ్, మాజీ ఎంపీపీ పురుషోత్తంరావు ముఖ్య అతిథులుగా మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం పీఆర్‌టీయూ నేటికీ పోరాటం చేస్తోందన్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో పీఆర్‌టీయూ ముందుంటుందన్నారు. ఈనెల 7న గజ్వేల్‌లో చేపట్టనున్న ధర్మ దీక్షకు ఉపాధ్యాయులు భారీగా తరలివచ్చి సీపీఎస్ రద్దు ప్రాముఖ్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీపీ, మాజీ ఎంపీపీలు మాట్లాడుతూ పీఆర్‌టీయూ విజయాలు, నిర్దేశించిన లక్ష్యాల గురించి క్లుప్తంగా క్యాలెండర్‌లో ఏర్పాటు చేయిస్తే బాగుండేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుధాకర్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, మండ ల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, శివశంకర్, రాష్ట్ర అసోసియేట్ సభ్యులు నర్సిరెడ్డి, ఎల్లప్ప, ఉపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి, మధుకర్‌రెడ్డి, రాధాబాయి పాల్గొన్నారు.

బీమా కోరేగావ్ ఉత్సవాల్లో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు


బీమా కోరే గావ్ ఉత్సవాల్లో పరిగి నాయకులు

పరిగి: మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించిన బీమా కోరేగావ్ ఉత్సవాల్లో జిల్లాకు చెందిన లంబాడా హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు. 1818లో బ్రాహ్మణ (పీష్వా)సైన్యాన్ని బ్రాహ్మణేతరులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఎదిరించి విజయం సాధించి నేటికి 200 ఏళ్ల గడిచిన సందర్భంగా పూణేలో ఆ ప్రాంత ప్రజలు బీమా రేగావ్ పేరిట విజయోత్సవాలు జరుపుకొన్నారు. ఈ వేడుకలకు పరిగికి చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్, ఉపాధ్యక్షుడు సూర్యనాయక్, ప్రధాన కార్యదర్శి నర్సింహ్మ నాయక్, నాయకులు శ్రీను, సంతోష్, నెహ్రూనాయక్, తదితరులు పాల్గొన్నారు.

విహారంతో విజ్ఞానం



విహారయాత్రలో విద్యార్థులు

వినడం కన్నా చూడడంతోనే ఆ దృశ్యాలు, సంఘటనలను చాలా కాలం గుర్తుంచుకోవచ్చు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధించే పాఠాలను వినడం కన్నా వాటిని ప్రత్యక్షంగా చూస్తేనే విద్యార్థులకు అధిక లాభం చేకూరుతుంది. అందుకు విహార యాత్రలు దోహదపడతాయి. ఇవి విద్యార్థులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కలిగించి, నూతనోత్తేజాన్నిస్తాయి.

- పర్యటనలతో విద్యార్థులకు అవగాహన
- చరిత్రపై పూర్తి పట్టు
- విహార యాత్రల్లో పలు పాఠశాలల విద్యార్థులు

దోమ(పరిగి): దోమ మండలంలోని దొంగఎన్కెపల్లి, గంజిపల్లి, దోర్నాల్‌పల్లి, మోత్కూర్, దాదాపూర్, ఐనాపూర్ తదితర గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులను వివిధ ప్రాంతాల్లో పర్యటించేందుకు ఉపాధ్యాయులు తీసుకెళ్లారు. తరగతి గదికే పరిమితం కాకుండా విద్యార్థుల్లో ఉల్లాసం, ఉత్సాహం, విజ్ఞానం పెంపొందించాలనే లక్ష్యంతో క్షేత్ర పర్యటనలకు వెళ్లారు. హైదరాబాద్‌లోని చారిత్రక కట్టడాలైన గోల్కొండ కోట, సాలర్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, ట్యాంక్ బండ్ బుద్ధ విగ్రహం, నెహ్రూ జూపార్క్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వంటి పర్యాటక క్షేత్రాలను తిప్పుకొచ్చారు. కొన్ని పాఠశాలల్లో పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం, మహానంది, మంత్రాలయం పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్లారు.

ప్రత్యక్షంగా చూడడంతో లాభాలు


ఏదైనా వస్తువులను, జంతువులను ప్రత్యక్షంగా చూడడం ద్వారా విద్యార్థులు ఎక్కువ కాలం జ్ఞాపకం ఉంచుకునే అవకాశం ఉంటుంది. చాలామంది ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్న పర్యాటక క్షేత్రాలకు తీసుకెళ్లి పలు అంశాలను తెలియజేస్తారు. అందుకు ఈ సంవత్సరం ప్రభుత్వం కూడా విద్యార్థులను పర్యాటక కేంద్రాలకు తీసుకెళ్లి వారికి క్షేత్రస్థాయిలో తెలియజెప్పాలని విద్యా శాఖ సూచించడంతో మరింత ఉత్సాహం చోటు చేసుకుంది. మండలంలోని పలు పాఠశాలల నుంచి చాలామంది విద్యార్థులు విహార యాత్రలకు వెళ్లారు.

చరిత్ర పాఠ్యాంశాలపై పట్టు

పాఠ్యాంశాలలో ఉన్న వివిధ చారిత్రక ప్రదేశాలకు తీసుకెళ్లడం ద్వారా ఎన్నో లాభాలు ఉంటాయి. విద్యార్థులు ఏదైనా అంశాన్ని ఒక్కసారి కళ్లతో చూడడం ద్వారా జీవితకాలం గుర్తుంచుకునే వీలుంటుంది.

గోల్కొండను సందర్శించడం ద్వారా నవాబులు గతంలో తమ రాజ్యాన్ని ఏవిధంగా నిర్మించుకున్నారు. వారి పరిపాలన, రక్షణ విధానం, సంస్కృతి, చిత్రకళ తదితర అంశాలు తెలుసుకునే అవకాశం ఉంది. మ్యూజియం, జంతు ప్రదర్శనలను చూడడం వల్ల పాతకాలం వస్తువులు, వింత జంతువులు అరుదుగా ఉండే జీవాలను చూసే అవకాశం ఉంది. అంతేకాక పుణ్య క్షేత్రాలు చూడడంతో విద్యార్థుల్లో భక్తిభావం అలవార్చి సన్మార్గంలో వెళ్లేందుకు వీలుంటుంది.


చారిత్రక కట్టడం గురించి తెలుసుకున్నాం



విహార యాత్రకు వెళ్లినప్పుడు మా ఉపాధ్యాయులు మాకు పుస్తకాల్లో ఉన్న అంశాలను చూపిస్తూ వివరించారు. చారిత్రక కట్టడాలను చూసి పలు కోటల గురించి పూర్తి అవగాహన వచ్చింది. ఆనాటి కట్టడాలు రాజపాలన పర్యవేక్షించి తదితర అంశాలు తెలుసుకున్నాం.

– రవి, విద్యార్థి, ఏడో తరగతి

అరుదైన జంతువులు చూశాం



నెహ్రూ జూపార్క్‌లో పులి, సింహం, ఏనుగు, ఎలుగుబంటి, తాచు పాము, కొండచిలువ, రకరకాల పక్షులను చూశాం. చాలా ఆనందంగా వింతగా అనిపించింది. మా జీవితంలో చూడని రకరకాల జంతువులు, పక్షులను చూడడంతో ఎన్నో విషయాలు తెలుసుకున్నాం.

– శ్రీకాంత్, విద్యార్థి, సంజీవనగర్

విద్యార్థులకు చరిత్రపై పూర్తి అవగాహన కల్పించాం



విహార యాత్రతో విద్యార్థులకు చరిత్రపై పూర్తి అవగాహన కల్పించాం. పాఠశాలల్లో బోధించిన పాఠ్యాంశాలను విద్యార్థులకు నేరుగా చూపిస్తూ పూర్తి వివరాలు తెలిపాం. దీంతో విద్యార్థులకు చరిత్ర పై అవగాహన ఏర్పడింది. విద్యార్థులు చూసిన పరిసరాలను పాఠ్యాంశాలను అనువాదించుకున్నారు.

– సుధాకర్, ఉపాధ్యాయుడు

'24 గంటల విద్యుత్' చరిత్రాత్మక నిర్ణయం

టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తంరావు


సమావేశంలో మాట్లాడుతున్న పురుషోత్తంరావు

యాలాల(తాండూరు): కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ అందించేందుకు చేపట్టిన కార్యక్రమం చరిత్రాత్మకమైందని టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తంరావు, యాలాల ఎంపీపీ సాయన్నగౌడ్ అన్నారు. ఎంపీపీ చాంబర్‌లో విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కష్టాలతో ఉక్కిరిబిక్కిరి అయిన రైతులు, సామాన్యులు నేడు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే కరెంటు సమస్య తీవ్రంగా ఉంటుందని ప్రచారం చేసిన ఆంధ్రా పాలకులు, నేడు 24 గంటల పాటు వ్యవసాయానికి సరఫరా చేస్తున్న కరెంటును చూసి నోర్లెళ్లబెడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతన్నకు మేలు కలిగేలా 24 గంటల కరెంటు వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. రేపు తాండూరు పట్టణంలోని ఎంపీటీ హాలులో జరిగే నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పార్టీ మండల అధ్యక్షుడు సిద్రాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్డేరాములు కోరారు. ఈ సమావేశానికి జిల్లా మంత్రి మహేందర్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ అనంతయ్య, వైస్ ఎంపీపీ రామారావు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓడీఎఫ్.. సిటీ టాప్!

హైదరాబాద్: హైదరాబాద్‌ను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు గ్రేటర్ అధికారులు చేస్తున్న కృషి సత్ఫలితాలనిస్తోంది. జీహెచ్ఎంసీలో బహిరంగ మల, మూత్ర విసర్జనను నిర్మూలించేందుకు హోటళ్లు, పెట్రోలు బంకుల్లోని టాయ్‌లెట్లను వినియోగంలోకి తేచ్చారు. దీంతో గ్రేటర్ పరిధిలోని 1066 నివాస ప్రాంతాలు, 155 రద్దీ ప్రాంతాలతో సహా నగరం ఓడీఎఫ్‌గా మారాయి. ఈ వివరాలను అధికారులు స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టరేట్‌కు ప్రతిపాదనలు పంపించగా.. సంబంధిత అధికారులు దీనిపై సర్వే చేసేందుకు కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(క్యూసీఐ)కు చెందిన ప్రతినిధులను థర్డ్‌పార్టీగా నగరానికి పంపించారు. సదరు ప్రతినిధుల బృందం ఇటీవల నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించింది. రద్దీ ప్రాంతాలు, పాఠశాలలు, వాటి పరిసరాల్లోనూ తనిఖీలు చేశారు. అన్ని ప్రక్రియలు పూర్తయ్యాక హైదరాబాద్‌ను ఓడీఎఫ్ నగరంగా ప్రకటించారు. మెట్రో నగరాల్లో ముంబయి, హైదరాబాద్‌కే ఈ గౌరవం దక్కింది. దీంతో స్వచ్ఛ సర్వేక్షణ్–2018 ర్యాంక్‌ల్లో జీహెచ్ఎంసీకి 110 మార్కులు లభిస్తాయి. ర్యాంకులకు మొత్తం 4వేల మార్కులుండగా, ఓడీఎఫ్‌గా ప్రకటించిన నగరాలకు 110 మార్కులొస్తాయని జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి. జనార్దన్‌రెడ్డి తెలిపారు. దీంతో రెట్టించిన ఉత్సాహంతో స్వచ్ఛ ర్యాంకింగ్‌ల్లో మెరుగైన స్థానానికి అధికారులు తాజాగా మరిన్ని కార్యక్రమాలకు సిద్ధమయ్యారు.

ఓడీఎఫ్ కోసం జీహెచ్ఎంసీ కృషి ఇదీ..

బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్) నగరం కోసం జీహెచ్ఎంసీ ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. నగరంలోని 456 పబ్లిక్ టాయ్‌లెట్లు, 24 షీ టాయ్‌లెట్లతో పాటు హోటళ్లు, పెట్రోలు బంకుల్లోని టాయ్‌లెట్లను ప్రజలు ఉపయోగించుకునేలా ఆయా యాజమాన్యాలను ఒప్పించింది. 259 పెట్రోలు బంకులు, 257 హోటళ్లు ఇందుకు అంగీకరించాయి. వాటిలో చాలాచోట్ల టాయ్‌లెట్లను ఉచితంగా వినియోగించుకోవచ్చుననే బోర్డులు ఏర్పాటు చేయించింది. సీఎస్సార్ ద్వారా 40 షీటాయ్‌లెట్ల ఏర్పాటుకు నిధులు సేకరించి, వాటిలో 24 ఏర్పాటు చేసింది. పర్యాటక ప్రాంతాలు, రద్దీ ప్రాంతాల్లో వీటిని అందుబాటులో ఉంచింది. షీ టాయ్‌లెట్లు ఆటోమేటిక్‌గానే శుభ్రమయ్యేవైనప్పటికీ, చాలామంది మహిళలు సంశయాలతో వాటికి దూరంగా ఉండటాన్ని గుర్తించి అక్కడ మహిళా అటెండెంట్లను నియమించింది. టాయ్‌లెట్ల అటెండెంట్లకు శుభ్రంగా ఉండే దుస్తులు, బూట్లు, టోపీలు పంపిణీ చేసింది. టాయ్‌లెట్‌కు వెళ్లేందుకు డబ్బులు చెల్లించలేని వారి కోసం టాయ్లెట్ స్పాన్సర్‌షిప్ కార్యక్రమాన్ని సైతం చేపట్టింది. రోజుకు ఎవరైనా రూ.500 ఇస్తే, ఉచిత అనుమతిచ్చే ఈ కార్యక్రమం ఎందరో నిరుపేదలకు ఉపకరించింది.

పలు ప్రాంతాల్లో కమ్యూనిటీ టాయ్‌లెట్లు..

స్వచ్ఛ భారత్ మిషన్ సూచన మేరకు గ్రేటర్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్లను గౌరవ గృహాలుగా పేర్కొంటూ ప్రత్యేకంగా బోర్డులను ప్రదర్శిస్తున్నారు. పబ్లిక్ టాయిలెట్లపై 'నా గౌరవ గృహం, మేరా ఇజ్జత్ ఘర్' అని బోర్డులను ఏర్పాటు చేశారు. టాయ్‌లెట్లలో పారిశుధ్య కార్మికులకు హ్యాండ్‌వాష్ లిక్విడ్‌ను సైతం సరఫరా చేశారు. అనధికార లేఔట్లు, ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఏర్పరచుకున్నవారి కోసం కమ్యూనిటీ టాయ్‌లెట్లు ఏర్పాటు చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించి కమిషనర్ ప్రత్యేక జీవో తెప్పించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో కమ్యూనిటీ టాయ్‌లెట్స్ ఏర్పాటు చేశారు.

- టాయ్లెట్లు పరిశుభ్రంగా లేనందున ఎక్కువమంది వెళ్లడం లేరనే విషయాన్ని గుర్తించి, వాటిని పరిశుభ్రంగానే కాక అందంగా తీర్చిదిద్దారు.
- ప్రముఖ క్రికెటర్ సురేష్‌రైనా చిత్రాలతోనూ టాయ్‌లెట్ల వినియోగంపై ప్రచారం నిర్వహించారు.

ఇక స్వచ్ఛ ర్యాంకింగ్ కోసం కృషి..

- ఓడీఎఫ్‌గా లభించిన గుర్తింపుతో ఈ సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉన్నత స్థానం కోసం జీహెచ్ఎం సీ మరిన్ని కార్యక్రమాలకు సిద్ధమైంది. బుధవారం నుంచి రెండు నెలల పాటు వీటిని విస్తృతంగా నిర్వహించనున్నారు. ఇందులో ప్రధానమైనవి..
- అన్ని పబ్లిక్ టాయ్‌లెట్లు నిత్యం శుభ్రంగా ఉండేలా జీహెచ్ఎంసీ సిబ్బందిలో ఎవరో ఒకరిని వాటికి బాధ్యులను చేయనుంది. పారిశుధ్య సూపర్‌వైజర్ నుంచి ఇంజినీర్ వరకు ఏదో ఒక టాయ్‌లెట్‌కు బాధ్యత వహిస్తారు.
- హోటళ్లు, పెట్రోల్ బంకుల్లోని టాయ్‌లెట్ల వినియోగంపై విస్తృత ప్రచారం
- రద్దీ ప్రాంతాల్లో అదనపు టాయ్‌లెట్ల ఏర్పాటుకు చర్యలు.
- రద్దీ ప్రాంతాల్లో అర కిలోమీటర్‌కు ఒక యూరినల్స్, కిలోమీటర్‌కు పబ్లిక్ టాయ్‌లెట్ ఉండేలా చర్యలు
- బహిరంగ మూత్ర విసర్జన చేయకుండా ఇప్పటికే గాంధీగిరీ ద్వారా గులాబీల పంపిణీతో పాటు సిటీ–లాఠీ కార్యక్రమాలు చేపట్టిన జీహెచ్ఎంసీ వీటిని మరింత విస్తృతం చేసి ప్రజల్లో అవగాహన కల్పించనుంది
- తడి–పొడి చెత్తపై విస్తృత ప్రచార కార్యక్రమాలకు సిద్ధమైంది. రేడియోల్లో జింగిల్స్‌తో పాటు హోర్డింగుల ఏర్పాటు వీటిలో ప్రధానమైనవి
- మెట్రో రైల్లోనూ స్వచ్ఛత, ర్యాంకింగ్‌పై స్టేషన్ల మధ్య ప్రయాణ సమయంలో తక్కువ వ్యవధిలో ప్రజలకు అవగాహన కల్పించేలా ఆడియోను వినిపించనున్నారు
- తడి చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారు చేసేందుకు అవసరమైన కుండీలు, పాత్రలు ఎక్కడ లభిస్తాయో, ఎంత ధర ఉంటుందో తెలిసేలా వెబ్‌సైట్‌లో వివరాలు అందుబాటులో ఉంచనున్నారు
- స్వచ్ఛతపై ప్రముఖ కవులు, కళాకారులతో నినాదాలు, పాటలు, కవి సమ్మేళనాలు నిర్వహిస్తారు
- స్వచ్ఛ దూత్ మస్కిటో యాప్‌లపై ఎగ్జిబిషన్‌లో అవగాహనకు ప్రత్యేక చర్యలు.

రెండేళ్ల కృషికి గుర్తింపు: కమిషనర్ జనార్దన్‌రెడ్డి

జీహెచ్ఎంసీ దాదాపు రెండేళ్లుగా చేస్తున్న కృషికి తగిన గుర్తింపు లభించిందని కమిషనర్ వ్యాఖ్యానించారు. దీనిని నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యత పెరిగిందన్నారు. స్థానికులతో పాటు కాలనీ సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమైందన్నారు. మళ్లీ ఆర్నెల్లకు తిరిగి తనిఖీలు జరుగుతాయని, అప్పుడూ కూడా నగరం ఓడీఎఫ్‌గా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇది ప్రతి ఆర్నెల్లకోమారు జరిగే ప్రక్రియ అయినందున నిరంతరం కొనసాగాలన్నారు.

హర్షం వ్యక్తం చేసిన మేయర్

గ్రేటర్‌కు ఓడీఎఫ్ నగరంగా గుర్తింపు పొందడంపై మేయర్ రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. ఇది అత్యంత క్లిష్టమైన పని అయినప్పటికీ మున్సిపల్ మంత్రి కేటీఆర్ నిరంతర స్ఫూర్తితో ఇది సాధ్యమైందని మేయర్ పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జీహెచ్ఎంసీ చేస్తున్న కృషికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

బాస్కెట్‌బాల్ టోర్నీ ప్రారంభం

- ఖమ్మంలో రాష్ట్రస్థాయి పురుషులు, మహిళల పోటీలు
- లీగ్‌దశలో సత్తాచాటిన రంగారెడ్డి జిల్లా జట్టు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఏసీపీ



రంగారెడ్డి జట్టు మార్చ్‌ఫాస్ట్

ఖమ్మంస్పోర్ట్స్: రాష్ట్రస్థాయి సీనియర్ పురుషులు, మహిళల బాస్కెట్‌బాల్ పోటీలు మంగళవారం ఖమ్మంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు కొనసాగనున్న ఈ పోటీలను ముఖ్య అతిథులు విచ్చేసిన ఖమ్మం రూరల్ ఏసీపీ పి.నరేష్‌రెడ్డి, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్మాన్ ఐజాక్ ప్రారంభించారు. తొలుత దివంగత సీనియర్ కోచ్, మాజీ శాట్స్ డీడీ జుజ్జూరు సారయ్య చిత్రపటానికి నివాళులర్పించి క్రీడా పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రీడల నిర్వహణకు పోలీస్‌శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. నర్మాన్‌ఐజాక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడల కోటాను పెంచి ప్రోత్సహించాలన్నారు. అనంతరం క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించి టోర్నీని ఆరంభించారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమణయాదవ్, వరంగల్ జిల్లా కార్యదర్శి ములంగి ప్రతాప్‌రెడ్డి, ఖమ్మం నగర సీఐలు రాజిరెడ్డి, నాగేంద్రచారి, కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి పాల్గొన్నారు.

తొలిరోజు ఫలితాలు..

వరంగల్ నిజామాబాద్ జట్లు తలపడగా 71–46 పాయింట్ల తేడాతో వరంగల్, రంగారెడ్డి, నల్లగొండ జట్లు పోటీపడగా 85–48 పాయింట్ల తేడాతో రంగారెడ్డి జట్టు, ఖమ్మం, మహబూబ్‌నగర్ టీంలో 46–43 పాయింట్ల తేడాతో ఖమ్మం జట్లు విజయం సాధించాయి.

అందరికీ శుభం జరగాలి



చిన్నారికి కేకు తినిపిస్తున్న బాలకృష్ణ

హైదరాబాద్: నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభం చేకూర్చాలని సినీ నటుడు, ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ ఆకాంక్షించారు. మంగళవారం ఆస్పత్రిలో ఆయన కేన్సర్ బాధిత చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉప్పలేటి కల్పన, ఆస్పత్రి అధికారులు ప్రభాకర్‌రావు, టీఎస్‌రావు, కృష్ణమూర్తి, కల్పనా రఘునాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీఏలో నూతన సంవత్సర వేడుకలు



కేకు కట్ చేస్తున్న పాండురంగ నాయక్ తదితరులు

సాక్షి, హైదరాబాద్: ఖైరతాబాద్‌లోని ఆర్టీఏ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ జేటీసీ పాండురంగ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ ప్రాంతీయ రవాణా అధికారి సి.రమేష్, ఎంవీఐ శ్రీనివాస్, టీఎన్జీవోస్ రవాణా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

పండుటాకుల పడిగాపులు

ఆసరా పింఛన్ల కోసం ఎదురుచూపు



పోస్టాఫీస్ సమీపంలో చెట్టు కింద కూర్చున్న వృద్ధులు

కుల్కచర్ల(పరిగి): ఆసరా పింఛన్ల కోసం వృద్ధులు మండలంలోని కుల్కచర్ల పోస్టాఫీస్ వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఆసరా లబ్ధిదారులు వారంరోజులుగా పింఛన్ డబ్బు కోసం ఎదురుచూస్తున్నారు. పోస్టాఫీస్‌లో పింఛన్ల పంపిణీ సక్రమంగా జరగడం లేదని వారు మండిపడుతున్నారు. మండల కేంద్రంలోని పోస్టాఫీస్ పరిధిలో 16 గ్రామాలు, సూమారు 4 వేల మంది వృద్ధాప్య, వికాలాంగ, ఒంటరి మహిళా పింఛన్ల లబ్ధిదారులు ఉన్నారు. పింఛన్లకు సంబంధించి ప్రతినెలా పోస్టాఫీస్‌కు రూ. 65 నుంచి 70 లక్షలు వస్తాయి. కానీ, ఇప్పటి వరకు కేవలం రూ. 10 లక్షలు మాత్రమే రావడంతో పంపిణీ చేశారు. పింఛన్ డబ్బులు అందని వారు ప్రతిరోజూ పోస్టాఫీస్‌కి ఉదయం వేళల్లో వచ్చి సాయంత్రం వరకు కూర్చొని తిరిగి వెళ్తున్నారు. ఎన్ని రోజులు ఈ పడిగాపులు అని వృద్ధులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల



సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

ΔPQB ~ ΔCDB అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

ΔPQD~ΔABD

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD=y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

∠B =90^0 అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం

AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

(∵ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

∴AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. (∵$13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ.,

AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.



ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు

$= \frac{1}{2} \times BC \times AC = \frac{1}{2} \times 5 \times 12 = 30cm^2$


ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు

$= \frac{1}{2} \times AB \times CD = \frac{1}{2} \times 13 \times p$

$\Rightarrow \frac{1}{2} \times 13 \times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)


5. కింది పటం నుంచి
i) pc= ab,
ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ.,

$AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. 2√a సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ - ఇంగ్లిష్
ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.


Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.


Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.


కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

డిప్యూటీ తహసీల్దార్‌కు వైఎస్సార్ సీపీ, జేఏసీ నాయకుల వినతి



డిప్యూటీ తహసీల్దార్ గోవిందమ్మకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పరిగి: ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోళ్ల యాదయ్య, జేఏసీ పరిగి నియోజకవర్గ చైర్మన్ ముకుంద్ నాగేశ్వర్, రైతు సంఘం నాయకుడు మిట్ట కోడూర్ బాబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు వారు స్థానిక రైతులతో కలిసి మంగళవారం పరిగి డిప్యూటీ తహసీల్దార్ గోవిందమ్మను కలిసి వినతిపత్రం అందజేశారు. కందుల సీజన్ వచ్చి 15 రోజులు దాటినా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తోందని మండిపడ్డారు. పంట చేతికి రావడం, సర్కార్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో విధి లేని పరిస్థితుల్లో దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఈ సందర్భంగా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈవిషయంలో వెంటనే ప్రభుత్వం స్పందించి జిల్లాకేంద్రంతో పాటు పరిగిలో కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

15లోపు వివరాలు ఇవ్వాలి

వికారాబాద్ అర్బన్: 2018 విద్యా సంవత్సరానికి సంబంధించి బీసీ, ఈబీసీ విద్యార్థుల పోస్టు మెట్రిక్‌స్కాలర్‌షిప్‌ల రెన్యూవల్ హార్డ్ కాపీలను సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లు తమ కవరింగ్ లెటర్లతో ఈనెల 15లోపు బీసీ వెల్ఫేర్ జిల్లా కార్యాలయంలో అందజేయాలని బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పుష్పలత ఓ ప్రకటనలో తెలిపారు. బీసీ, ఈబీసీ విద్యార్థులు 2015-16, 2016-17 విద్యా సంవత్సరానికి చెందిన యుటిలైజేన్ సర్టిఫికెట్‌ను కళాశాలలు ఈనెల 15లోపు అందజేయాలని చెప్పారు. లేదంటే 2018 విద్యా సంవత్సరానికి చెందిన ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిపివేస్తామని ఆమె హెచ్చరించారు.

మొక్కజొన్న కొనుగోలు గడువును పొడిగించాలి

అనంతగిరి(వికారాబాద్): పరిగిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లను ఈనెల చివరి వరకు కొనసాగించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోళ్ల యాదయ్య, భారతీయ కిసాన్ సంఘ్ పరిగి అధ్యక్షుడు బాబయ్య, జేఏసీ నియోజకవర్గ చైర్మన్ నాగేశ్వర్ కోరారు. ఈమేరకు మంగళవారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జి జేసీ సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు పూర్తి స్థాయిలో మొక్కజొన్న పంటను విక్రయించలేదని, 50శాతం మాత్రమే అమ్మకాలు జరిపారని చెప్పారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను మూసివేస్తే మొక్కజొన్న పంట దళారులపాలై రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంలో ఉన్నతాధికారులు రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని కొనుగోళ్ల గడువును ఈనెల చివరి వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో జేసీ సానుకూలంగా స్పందించారని కోళ్ల యాదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఇన్‌చార్జి జేసీకి వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

యువత క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రవీందర్ నాయక్

కుల్కచర్ల(పరిగి): యువత క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అఖిల భారత బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పుట్టపహాడ్ పరిధిలోని చీకర్లబండ తండాలో జై సేవాలాల్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడల్లో రాణిస్తే జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని, మంచి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మరుగున పడుతున్న క్రీడలను యువజన సంఘాలు టోర్నమెంట్‌లను ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత బంజారా సేవా సంఘం నాయకులు గంగ్యా తదితరులు ఉన్నారు.





దౌల్తాబాద్: మండల పరిధిలోని సలీంపూర్ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. పాఠశాల భవనాన్ని మరమ్మతులు చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

యువశక్తి నిర్వీర్యం!

- రుణాలు అందక ఆందోళన
- 2015 నుంచి 2017 వరకు నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- పథకం ఉందో..? లేదో.. తెలియని దుస్థితి

దౌల్తాబాద్: యువతకు స్వయం ఉపాధి కల్పించి వారి భవితకు భరోసా కల్పించాల్సిన రాజీవ్ యువశక్తి పథకం నీరుగారిపోతోంది. ఏటా యువకులు దరఖాస్తు చేసుకుంటున్నా సంబంధిత అధికారులు రుణాలు మంజూరు చేయకపోవడంతో సదరు పథకంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2015 నుంచి 2017 వరకు రుణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కనీసం నిధులు విడుదల చేయలేదు. రుణాలపై ఆశలు పెట్టుకున్న నిరుద్యోగ యువకులకు నిరాశే మిగిలింది. యువజన సర్వీసు శాఖ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఓసీల్లో ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించి స్వయం ఉపాధి రుణాలు ఇవ్వడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం.



లాటరీ ద్వారా రుణాల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న అధికారులు (ఫైల్)

అర్హులు వీరే..

1987 నుంచి యువశక్తి పథకం అమలవుతోంది. 1996 నుంచి 2003 వరకు స్వయం ఉపాధి పథకంగా(సీఎంఈవై) కొనసాగిన దీనికి 2004 నుంచి 2014 వరకు రాజీవ్ యువశక్తి పథకంగా పేరు మార్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు యువజన సర్వీసు శాఖ నుంచి రుణాల ఊసేలేదు. ఎస్సీ, బీసీ రుణాల కార్పొరేషన్ ద్వారా రుణాలందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చినా కొన్ని బ్యాంకుల నుంచి సహకారం కొరవడిందని యువత నిరాశ వ్యక్తం చేస్తున్నారు. నూతన సంవత్సరం ప్రారంభమైనా ప్రభుత్వం నుంచి ఎలాంటి విధివిధానాలు అందకపోవడంతో అధికారులు ఏమీ చేయలేని అయోమయ పరిస్థితిలో ఉన్నారు. అప్పట్లో ఏటా మండలం నుంచి 10 నుంచి 15 మందికి 30శాతం సబ్సిడీపై రుణాలు అందించేవారు. ఈ రుణాలతో యువత స్వయం ఉపాధి పొంది దుకాణాలు, ఇతర వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా లబ్ధిపొందేవారు. ఇప్పటివరకు ఈ రుణాలపై ఎలాంటి స్పష్టత రాకపోవడంతో యువకులు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. ఇటీవల బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రుణాలు అందజేస్తామని ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేసినా నేటికీ రుణాలు మంజూరు చేయలేదు. రాజీవ్‌యువ శక్తి పథకం ఉన్నాట్లా.. లేనట్లా అని యువత అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

న్యూస్ బాక్స్

ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు



ఎమ్మెల్సీకి బొకే అందజేస్తున్న నాయకులు

కొడంగల్: స్థానిక టీఆర్ఎస్ నాయకులు మంగళవారం నగరంలోని ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి ఇంటికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆకాంక్షించారని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని నాయకులు ఆయనను కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఏన్గుల భాస్కర్, కోస్గి ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు మధుయాదవ్, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



టెంకాయ కొడుతున్న సర్పంచు

కొడంగల్: మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో సీసీ రోడ్ల పనులను సర్పంచ్ దామోదర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో రూ.25 లక్షల నిధులు రోడ్ల అభివృద్ధికి మంజూరయ్యాయని తెలిపారు. అంబేడ్కర్ చౌరస్తా నుంచి ఎల్లమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయిలు, వెంకటయ్య గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభ్యున్నతికి కృషి

- ☆ *నేడు కొడంగల్‌కు ఉప ముఖ్యమంత్రి రాక*
- ☆ *షాదీఖానాకు శంకుస్థాపన*
- ☆ *కేఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో సమావేశం*
- ☆ *మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి*

కొడంగల్: ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక టీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముస్లింల అభివృద్ధిలో భాగంగా మతపెద్దలైన మౌజమ్‌లు, ఇమామ్‌లకు ప్రతి నెలా రూ.వెయ్యి గౌరవ వేతనం ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. నియోజకవర్గంలోని 81 మసీదుల్లో 162 మందికి గౌరవ వేతనం మంజూరైందని తెలిపారు. ఒక్కొక్కరికి 12 నెలల గౌరవ వేతనానికి సంబంధించి రూ.12వేల చెక్కులను అందచేయడానికి ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ బుధవారం కొడంగల్‌కు విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో ఉన్న షాదీఖానాకు



మాట్లాడుతున్న గురునాథ్‌రెడ్డి

రూ.25 లక్షలు మంజూరయ్యాయని, దాని నిర్మాణానికి బుధవారం ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని వివరించారు. దీంతో పాటు పేద ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. పట్టణ ఉప సర్పంచ్ ఎస్ఎం గౌసన్ పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

కొడంగల్ రూరల్: దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు కావలి నర్సింలు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక బస్టాండులో వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు బస్‌పాస్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులు నిరుత్సాహం చెందకుండా ముందుకు సాగాలని చెప్పారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బస్‌పాస్ కోసం 30 మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది వెంకట్రాములు ఉన్నారు.



మాట్లాడుతున్న నర్సింలు

లోకల్ వాయిస్

స్టేడియం ఏర్పాటు చేయాలి



దౌల్తాబాద్: మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి. ఇప్పుడు ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న మైదానం ఆడుకునేందుకు సరిపోవడం లేదు. మినీ స్టేడియం ఏర్పాటు అందరికీ మంచి ప్రయోజనం చేకూరుతుంది. యువకులకు క్రీడలపై చాలా ఆసక్తి ఉంది. స్టేడియం ఉంటే నిత్యం ప్రాక్టీస్ చేసుకోవచ్చు.

-నవీన్‌గౌడ్, దౌల్తాబాద్

'కొనుగోలు' కేంద్రం కావాలి



దౌల్తాబాద్‌లో కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం కొనుగోలు కేంద్రం లేకపోవడంతో దళారులకు పంట అమ్ముతున్నాం. కొందరు రైతులు తప్పని పరిస్థితుల్లో వ్యయప్రయాసలకు ఓర్చి కోస్గి, కొడంగల్, తాండూరుకు పంటను తరలిస్తున్నారు. ఇక్కడ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి.

-బాబుగౌడ్, కుప్పగిరి

మన కొడంగల్

సాక్షి వికారాబాద్

బుధవారం | జనవరి | 3 | 2018

న్యూస్ బాక్స్

మా గ్రామాలను వికారాబాద్‌లోనే ఉంచండి

కుల్కచర్ల: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కుల్కచర్ల మండలం నుంచి మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్‌లో కలిపిన మరికల్, కల్మన్‌కల్వ, కొత్తపల్లి, మల్కాపూర్, చాకల్‌పల్లి గ్రామాలను తిరిగి వికారాబాద్‌లోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ 15 రోజులుగా మరికల్ ప్రధాన చౌరస్తాలో ఆయా గ్రామాల ప్రజలు బైఠాయించి ఆందోళన చేస్తున్నారు. కొత్త జిల్లాలో, కొత్త మండలంలో తమకు ఎలాంటి ప్రయోజనం లేదని, తమ గ్రామాలను వికారాబాద్ జిల్లాలోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు మరికల్‌ను మండల కేంద్రంగా ప్రకటించాలని కుల్కచర్ల ప్రాథమిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు వీరసింహారెడ్డి అధికారులను కోరారు.కార్యక్రమంలోఆయా గ్రామాలప్రజలు,యువకులుపాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలి

దోమ: ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని శివానంద గురుస్వామి అన్నారు. పూర్ణిమ ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మండల పరిధిలోని గూడూర్ వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 100 మంది శివ మాలధారణ చేశారు. అనంతరం గురుస్వామి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. భక్తిభావంతో చెడువ్యసనాలకు దూరంగా ఉండవచ్చని సూచించారు. కార్యక్రమంలో గురుస్వాములు శంకర్, వెంకట్‌రెడ్డి, యాదవెడ్డి పాల్గొన్నారు.

ముగ్గులు సంస్కృతిలో భాగం

దోమ: మహిళలు ముగ్గులు వేయడం ఎన్నో వేల సంవత్సరాల నుంచి వస్తున్న భారతీయ సంస్కృతి సంప్రదాయమని సర్పంచ్ రాఘవేందర్‌రావు, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ ధానేశ్వర్ అన్నారు. మండల పరిధిలోని ఐనాపూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో విప్రో సంతూర్ ఆధ్వర్యాన మంగళవారం విద్యార్థినులు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. 50 మందికిపైగా విద్యార్థులు, మహిళలు ఇందులో పాల్గొన్నారు. వీరిలో టాప్‌టెన్‌లో నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ పాటిసిపేషన్ బహుమతులు ఇచ్చారు. జేఎస్ఓ శ్రీకాంత్‌రెడ్డి, సేల్స్‌మన్ నర్సింహ, శ్రీవెంకట సాయి ఏజెన్సీ ప్రతినిధి రాకేష్ పాల్గొన్నారు.

కరెంట్ కష్టాలకు ఇక సెలవు



దౌల్తాబాద్: మండలంలోని నీటూరు, నర్సాపూర్, కౌడీడ్, నందారం, మాటూరు గ్రామాలతోపాటు సుమారు 10 గ్రామాలకు త్వరలో కరెంటు కష్టాలు తీరనున్నాయి. మండల పరిధిలో నర్సాపూర్ సమీపంలో 33/11కేవీ సబ్‌స్టేషన్ పనులు కొనసాగుతున్నాయి. సుమారు 60శాతం పనులు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. దీంతో ఆయా గ్రామాల రైతులకు కరెంట్ కష్టాలు తీరనున్నాయి.

దళితులకు న్యాయం చేయాలి



రేగడిమైలారంలో భూమిని పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

బొంరాస్‌పేట: మండలంలోని ఆయా గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న దళితుల భూసమస్యల విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించి న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొనింటి చంద్రయ్య డిమాండ్ చేశారు. మండలంలోని రేగడిమైలారంలో దళితుడు మహేశ్వరపు వెంకటయ్య పొలం విషయంలో అదే గ్రామానికి చెందిన మరో సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి తగాదా జరుగుతుందన్నారు. అధికారులు ఈ విషయంలో న్యాయబద్ధంగా వ్యవహరించి వెంకటయ్యకు చెందేలా కృషి చేయాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు, అధికారులు మంగళవారం సదరు భూమిని పరిశీలించారు. పొలంలో సాగుచేసిన కందిపంటను వెంకటయ్యకే దక్కేలా సహకరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కేసు కోర్టులో నడుస్తున్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రస్తుతం దిగుబడి వచ్చే కందిపంటను ఇరువర్గాలకు చెందకుండా పంటను కోసుకునేందుకు వీలుందని అధికారులు చెప్పారు. కోరు తీర్పు అనంతరం భూసమస్య పరిష్కారమైతే సదరు రైతుకు భూమి, పంట దక్కుతుందని అధికారులు వివరించారు. మండలంలోని ఏర్పుమళ్ల, మెట్లకుంట తదితర గ్రామాల్లో దళితుల భూముల విషయంలో గొడవలు జరుగుతున్నాయని, అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని వినతిపత్రం సమర్పించారు.

పాఠశాలల్లో 'నూతన' వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న రేగడిమైలారం ఎంపీహెచ్ఎస్ ఉపాధ్యాయులు..



జెడ్పీహెచ్ఎస్‌లో వేడుకలు

బొంరాస్‌పేట: మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం సెలవు కావడంతో సంబరాలను మంగళవారం జరుపుకొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కేకులు కట్‌చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. వేడుకల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశ్రమ భవన నిర్మాణానికి చేయూత



రవిశంకర్‌ను సన్మానిస్తున్న మురుగన్ ఆశ్రమ స్వాములు

తాండూరు టౌన్: స్థానిక అయ్యప్ప స్వామి మురుగన్ ఆశ్రమ భవన నిర్మాణానికి తన వంతు ఆర్థికసాయం అందజేస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పటేల్ రవిశంకర్ తెలిపారు. మంగళవారం ఆయన ఆశ్రమంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవలే ఈ ఆశ్రమం నుంచి పది మంది స్వాములు మహాపాదయాత్ర ద్వారా శబరికి చేరుకుని అయ్యప్పను దర్శించుకున్న విషయం విదితమే. పూజా కార్యక్రమాల్లో తమ వంతు ప్రత్యేకత సంపాదించుకున్న మురుగన్ ఆశ్రమ సభ్యులు శాశ్వత భవన నిర్మాణాన్ని చేపట్టాలని భావిస్తున్నారు. భవన నిర్మాణానికి తన వంతు ఆర్థిక సాయాన్ని అందిస్తానని రవిశంకర్ చెప్పారు.

ఇంటర్వ్యూ

హాజీమలాంగ్ మియా

ఎంఈఓ, దౌల్తాబాద్

అంశం: పదిలో 'వంద' సాధిస్తాం



ప్రస్తుత విద్యా సంవత్సరం మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నామని ఎంఈఓ హాజీమలాంగ్ మియా తెలిపారు.

ప్రశ్న: మండల పరిధిలో ఎంత మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు?

జవాబు: ప్రస్తుత విద్యా సంవత్సరంలో మొత్తం 545 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.

ప్రశ్న: 100శాతం ఫలితాల కోసం ఏం చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు:పదో తరగతిలో నూరుశాతం ఫలితాల కోసం పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ప్రీ ఫైనల్ టెస్టులు నిర్వహించాం.

ప్రశ్న: ప్రత్యేక తరగతులో విద్యార్థులకు అల్పాహారం ఇస్తున్నారా?

జవాబు:విద్యాశాఖ నుంచి ఎలాంటి నిధులు రాలేదు. అయితే దాతలు ఉన్న పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్నారు.

ప్రశ్న: పాఠశాలల్లో విద్యార్థులకు సిలబస్ పూర్తయిందా?

జవాబు: ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించి సిలబస్ అన్ని పాఠశాల్లో పూర్తయింది. ఈనెల నుంచి టెస్టులు నిర్వహిస్తాం.

ప్రశ్న: జంబ్లింగ్ విధానంపై స్పష్టత వచ్చిందా?

జవాబు: పదో తరగతి పరీక్ష కేంద్రాలు గల పాఠశాల విద్యార్థులు అదే పాఠశాలలో కాకుండా ఇతర పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాయాలని మార్గదర్శకాలు వచ్చాయి. –దౌల్తాబాద్

ఘనంగా అయ్యప్పపడి పూజ

స్వామియే శరణం అయ్యప్పా.. అంటూ శబరీశుడి నామస్మరణతో మండల కేంద్రం మార్మోగింది. మంగళవారం అయ్యప్ప మాలధారుడు వెంకటయ్య ఇంట్లో పడి పూజ జరిగింది. గురుస్వాములు విజయవర్ధన్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున అయ్యప్పస్వాములు హాజరయ్యారు. -బొంరాస్‌పేట





భవానీ ఆలయంలో పౌర్ణమి ఉత్సవాలు



అమ్మవారి పల్లకీ సేవ..

బషీరాబాద్: మండల పరిధిలోని దామర్‌చెడ్ భవానీ మాత దేవాలయంలో మంగళవారం పౌర్ణమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాలకు టీడీపీ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజుగౌడ్ హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన పల్లకీ సేవలోనూ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్నవారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పటేల్ రవిశంకర్ తదితరులు ఉన్నారు.

నిరుపయోగంగా బస్ షెల్టర్



కుల్కచర్ల: మండల పరిధిలోని తిర్మాలాపూర్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన బస్ సెల్టర్ నిరుపయోగంగా మారింది. దీంతో ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయింది. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన బస్‌షెల్టర్‌ను అందుబాటులోకి తేవాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పిచ్చి మొక్కలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90102 99041

నత్తనడకన భవన నిర్మాణాలు

- సంవత్సరం కాలంగా సాగుతున్న 'పంచాయతీ' పనులు
- చోద్యం చూస్తున్న అధికారులు
- మండలానికి ఏడు భవనాలు మంజూరు
- ఒక్కో భవనానికి రూ. 13 లక్షలు వ్యయం



రూప్‌ఖాన్‌పేట్‌లో నత్తనడకన కొనసాగుతున్న జీపీ భవన నిర్మాణ పనులు

పరిగి: గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తుండటమే ఇందుకు కారణం. సర్పంచులు నిర్మిస్తున్న గ్రామాల్లో పనులు వేగంగా కొనసాగుతుండగా, కాంట్రాక్టర్లు చేపడుతున్న గ్రామాల్లో చాలా వరకు నెమ్మదిగా కొనసాగుతున్నాయి. మండలంలో 12 గ్రామ పంచాయతీలకు భవనాలు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపగా సంవత్సరం క్రితం ఐదు గ్రామ పంచాయతీలకు భవనాలు మంజూరు అయ్యాయి. మరో రెండు పంచాయతీలకు తొమ్మిది నెలల క్రితం మంజూరయ్యాయి.

మూడు చోట్ల ఇంకా ప్రారంభమే కాలేదు...

ముందుగా మంజూరైన గ్రామాల్లో నిర్మాణ పనులు నెమ్మదించగా ఇటీవల మంజూరైన భవనాలు మాత్రం వేగంగా కొనసాగుతున్నాయి. గత సంవత్సరం క్రితం మండల పరిధిలోని మాధారం, గడిసింగాపూర్, సయ్యద్‌పల్లి, బసిరెడ్డిపల్లి, రూప్‌ఖాన్‌పేట్ గ్రామాలకు భవనాలు మంజూరయ్యాయి. ఇందులో సయ్యద్‌పల్లిలో ఇటీవల పూర్తికాగా బసిరెడ్డిపల్లి గ్రామంలో ఇంకా పనులు పూర్తి కాలేదు. రూప్‌ఖాన్‌పేట్ గ్రామంలో స్లాబ్ వేసినప్పటికీ గోడలు ఆరు నెలలుగా నిర్మిస్తునే ఉన్నారు. ఇటీవల రెండో విడతలో మంజూరైన సయ్యద్‌మల్కాపూర్‌కు చెందిన పంచాయతీ భవనం దాదాపుగా పూర్తి కావచ్చింది. మాధారం, గోవిందాపూర్‌లలో ఇంకా ప్రారంభం కాకపోగా గడిసింగాపూర్‌లోనూ నత్తనడకన పనులు కొనసాగుతున్నాయి. ఇందులో సర్పంచులు నేరుగా వారే నిర్మిస్తున్నా భవనాలు వేగంగా పనులు జరుగుతుండగా కాంట్రాక్టర్లు నిర్మిస్తున్న చోట పనులు నత్తను తలపిస్తున్నాయి.

సరిపోని నిధులు...

ప్రభుత్వం గ్రామ పంచాయతీ భవనాలను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తుండగా ఒక్కో పంచాయతీ భవనానికి రూ. 13 లక్షలు వెచ్చిస్తోంది. అయితే ఈ నిధులతో కేవలం గోడలు, ప్లాస్టింగ్ వరకే నిర్మాణాలు పూర్తవుతాయని మరో రూ. 5 నుంచి 6 లక్షలు మంజూరు చేస్తే కాని పూర్తి స్థాయిలో భవన నిర్మాణం పూర్తి కాదని అటు అధికారులు, సర్పంచులు పేర్కొంటున్నారు.

డబ్బులు సకాలంలో అందడం లేదు



పంచాయతీ భవనం పూర్తి కావాలంటే మరో రూ. 6 లక్షల వరకు అవసరం. అధికారులు ప్రతి పాదనలు పంపి ఆ డబ్బులు మంజూరయ్యేలా చూడాలి.నిర్మాణాలు త్వరగా చేపట్టాలని చెబుతున్న అధికారులు బిల్లులు మాత్రం వెంటనే మంజూరు చేయటం లేదు. మా గ్రామంలో నిర్మిస్తున్న భవనం దా దాపుగా పూర్తి చేశాం. మొత్తం అప్పులు చేసి నిర్మాణం చేపట్టాం. బిల్లులు చెల్లించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు.

–భాస్కర్, సర్పంచ్, సయ్యద్‌మల్కాపూర్

కొన్నిచోట్ల స్థలం లేక పనులు ప్రారంభం కాలేదు



మండలంలో మాధారం, గోవిందాపూర్ గ్రామాల్లో స్థలం సమస్య వల్ల భవన నిర్మాణ పనులు ప్రారంభించలేకపోతున్నాం. ప్రభుత్వం కేవలం నిర్మాణ పనులకే నిధులు మంజూరు చేస్తోంది. స్థలానికి డబ్బులు ఇవ్వదు. డబ్బులు ఉన్నంత వరకు పనులు పూర్తి చేస్తే మిగతా పనులకు తిరిగి ప్రతిపాదనలు పంపిస్తాం.

–టి. అంజయ్య, డీఈ, పంచాయతీరాజ్, పరిగి

లోకల్ వాయిస్

బస్సు సేవలు పొడిగించాలి



కుల్కచర్ల: పరిగి నుంచి కుల్కచర్ల మీదుగా అనంతసాగర్ వరకు వస్తున్న బస్సును పుట్టపహాడ్ మీదుగా మహబూబ్‌నగర్ వరకు పొడిగించాలి. అనంతసాగర్‌నుంచి బస్సు వెనక్కి మళ్లడంతో మహ బూబ్‌నగర్, పుట్టపహాడ్, గండేడ్ వెళ్లేందుకు ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఆర్టీసీ అధికారులు స్పందించి సమస్య ను పరిష్కరించాలి.

- కేశవులు అనంతసాగర్

దుమ్ము నిండిపోతోంది

డబుల్ రోడ్డు పనులు సగం వరకే చేయడంతో రోడ్డుపైన ప్రయాణిస్తుంటే దుమ్ము నిండిపోతోంది. రహదారికి సంబంధించిన పను లు ఆగిపోయి రెండేళ్లవుతోంది. ఎప్పుడు పూర్తి చేస్తారో తెలియడం లేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో వాహనదారులు, ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నారు.

- తిరుపతయ్య, పుట్టపహాడ్

న్యూస్ బాక్స్

మా గ్రామాలను వికారాబాద్‌లోనే ఉంచండి

కుల్కచర్ల: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కుల్కచర్ల మండలం నుంచి మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్‌లో కలిపిన మరికల్, కల్మన్‌కల్వ, కొత్తపల్లి, మల్కాపూర్, చాకల్‌పల్లి గ్రామాలను తిరిగి వికారాబాద్‌లోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ 15 రోజులుగా మరికల్ ప్రధాన చౌరస్తాలో ఆయా గ్రామాల ప్రజలు బైఠాయించి ఆందోళన చేస్తున్నారు. కొత్త జిల్లాలో, కొత్త మండలంలో తమకు ఎలాంటి ప్రయోజనం లేదని, తమ గ్రామాలను వికారాబాద్ జిల్లాలోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు మరికల్‌ను మండల కేంద్రంగా ప్రకటించాలని కుల్కచర్ల ప్రాథమిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు వీరసింహారెడ్డి అధికారులను కోరారు.కార్యక్రమంలోఆయాగ్రామాలప్రజలు,యువకులుపాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలి



మాలాధారణలో శివస్వాములు.

దోమ: ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని శివానంద గురుస్వామి అన్నారు. పూర్ణిమ ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మండల పరిధిలోని గూడూర్ వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 100 మంది శివ మాలధారణ చేశారు. అనంతరం గురుస్వామి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. భక్తిభావంతో చెడువ్యసనాలకు దూరంగా ఉండవచ్చని సూచించారు. కార్యక్రమంలో గురుస్వాములు శంకర్, వెంకట్‌రెడ్డి, యాదవెడ్డి పాల్గొన్నారు.

ముగ్గులు మన సంస్కృతిలో భాగం



గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

దోమ: మహిళలు ముగ్గులు వేయడం ఎన్నో వేల సంవత్సరాల నుంచి వస్తున్న భారతీయ సంస్కృతి సంప్రదాయమని సర్పంచ్ రాఘవేందర్‌రావు, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ ధానేశ్వర్ అన్నారు. మండల పరిధిలోని ఐనాపూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో విప్రో సంతూర్ ఆధ్వర్యాన మంగళవారం విద్యార్థినులు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. 50 మందికిపైగా విద్యార్థులు, మహిళలు ఇందులో పాల్గొన్నారు. వీరిలో టాప్‌టెన్‌లో నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ పాటిసిపేషన్ బహుమతులు ఇచ్చారు. జేఎస్‌ఓ శ్రీకాంత్‌రెడ్డి, సేల్స్‌మన్ నర్సింహ, శ్రీవెంకటసాయి ఏజెన్సీ ప్రతినిధి రాకేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



మన పరిగి

సాక్షి
వికారాబాద్

బుధవారం | జనవరి | 3 | 2018

వెండితెర



హలో: సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
ఇ..ఈ: భవానీ 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
ఎంసీఏ: శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30 సెల్ 9666949797

విద్యారంగాన్ని ఎజెండాగా పెట్టాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కరుణాకర్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

పరిగి: ఉపాధ్యాయ సమస్యల పరిష్కానికి ఎల్ల వేళలా ముందుంటామని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కరుణాకర్ అన్నారు. సోమవారం పరిగిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2018 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ నూతన సంవత్సరం విద్యా వ్యవస్థకు మంచి చేకూరాలని ఆకాంక్షించారు. సీపీఎస్ రద్దయ్యే వరకు తమ సంఘం ముందుండి పోరాడుతుందని తెలిపారు. విద్యారంగాన్ని రాజకీయ ఎజెండాగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయప్ప, ఆ సంఘం నాయకులు జైపాల్, పాండురంగాచారి, మోయిజ్‌ఖాన్, శంకర్‌రావ్, రామస్వామి, రాంచంద్రయ్య, రహీం, ప్రభు, శ్రీనివాస్, బాలకృష్ణ, విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వృత్తి ఎంతో గొప్పది: ఎంపీడీఓ

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని, దాని గౌరవాన్ని ఉపాధ్యాయులు మరింతగా పెంచాలని ఎంపీడీఓ విజయప్ప అన్నారు. మండల విద్యావనరుల కేంద్రం ముందు నిర్వహించిన టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గోపాల్, సిద్దిరాజు ప్రభు, సున్నగంటి రాజు, బస్వరాజ్‌చ కరుణాకర్, నరేందర్, బాలకృష్ణ, వేణుకుమార్, బీమయ్య, కిరణ్, వెంకటయ్య, సుందర్, మధులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

రైతు సంక్షేమమే టీఆర్ఎస్ ధ్యేయం



సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న లింగయ్య

బంట్వారం: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్.లింగయ్య అన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా నేపధ్యంలో కోట్‌పల్లి మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం, అమర్‌నాథ్‌రావు, సోమేశ్వర్, యాకూబ్, ప్రేమ్‌కుమార్, పెంటారెడ్డి, బందెయ్య, ఏసయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు



ఎమ్మెల్సీకి బొకే అందజేస్తున్న నాయకులు

కొడంగల్: స్థానిక టీఆర్ఎస్ నాయకులు మంగళవారం నగరంలోని ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి ఇంటికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆకాంక్షించారని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని నాయకులు ఆయనను కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఏన్గుల భాస్కర్, కోస్గి ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు మధుయాదవ్, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పనితీరుపై ఆగ్రహం



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న సర్పంచ్

దోమ: విద్యార్థులకు విద్యనందించడంలో ఉపాధ్యాయులు విఫలమయ్యారని సర్పంచ్ మాధవులు, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్ ఆరోపించారు. మండలంలోని బుద్లాపూర్ ప్రాథమిక పాఠశాలను సర్పంచ్, ఎస్ఎంసీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీచేశారు. అనంతరం పలు తరగతుల విద్యార్థులకు తెలుగు పుస్తకాలు చదివించారు. డిక్టేషన్ చెప్పారు. విద్యార్థులకు తెలుగు సక్రమంగా చదవడానికి రాకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఆదేశించారు. విధులకు సక్రమంగా హజరై నాణ్యమైన విద్యనందించాల్సిన ఉపాధ్యాయుడు ఫోన్లో సంభాషణలు చేస్తూ కాలయాపన చేయడం సరికాదని అన్నారు. ఇంతమంది పిల్లలని తెలుగు చదివించినా వారికి రాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇటీవల ఓ ప్రైవేటు పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులకు మాత్రమే చదవడం వస్తోందని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అక్షరం ముక్క రావడం లేదని ఉపాధ్యాయులు పనితీరు మార్చుకోవాలని మండిపడ్డారు. గతంలో హెచ్చరించిన ఎలాంటి మార్పురాలేదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆశ్రమ భవన నిర్మాణానికి చేయూత



రవిశంకర్‌ను సన్మానిస్తున్న ఆశ్రమ స్వాములు

తాండూరు టౌన్: స్థానిక అయ్యప్ప స్వామి మురుగన్ ఆశ్రమ భవన నిర్మాణానికి తన వంతు ఆర్థికసాయం అందజేస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పటేల్ రవిశంకర్ తెలిపారు. మంగళవారం ఆయన ఆశ్రమంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవలే ఈ ఆశ్రమం నుంచి పది మంది స్వాములు మహాపాదయాత్ర ద్వారా శబరికి చేరుకుని అయ్యప్పను దర్శించుకున్న విషయం విదితమే. పూజా కార్యక్రమాల్లో తమ వంతు ప్రత్యేకత సంపాదించుకున్న మురుగన్ ఆశ్రమ సభ్యులు శాశ్వత భవన నిర్మాణాన్ని చేపట్టాలని భావిస్తున్నారు. దీనిలో భాగంగా భవన నిర్మాణానికి తన వంతు ఆర్థిక సాయాన్ని అందిస్తానని రవిశంకర్ చెప్పారు. కాగా ఆశ్రమ స్వాములు కేశవరెడ్డి, అశోక్, రాంచందర్, రాజశేఖర్ స్వాములు రవిశంకర్‌ను ఘనంగా సన్మానించారు.

భవానీ ఆలయంలో పౌర్ణమి ఉత్సవాలు



దామర్‌చెడ్‌లో అమ్మవారి పల్లకీ సేవలో రాజుగౌడ్



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

బషీరాబాద్: మండల పరిధిలోని దామర్‌చెడ్ భవానీ మాత దేవాలయంలో మంగళవారం పౌర్ణమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాలకు టీడీపీ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజుగౌడ్ హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన పల్లకీ సేవలోనూ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్నవారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పటేల్ రవిశంకర్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల్లో సత్ప్రవర్తన తప్పనిసరి

తాండూరు రూరల్: ఉపాధ్యాయులు సమాజంలో సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఏంఈఓ వెంకటయ్య అన్నారు. మంగళవారం సాయంత్రం ఎంపీడీఓ కార్యాలయంలోని ఠాగూర్‌హాలులో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏంఈఓ మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయుడిపై ఉన్న గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మృత్యుంజయస్వామి, మొగులప్పలు ఉన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

తాండూరు రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంపీపీ లక్ష్మమ్మ, జడ్పీటీసీ రవిగౌడ్, ఎంపీడీఓ జగన్మోహన్ రావు, ఏంఈఓ వెంకటయ్యలు, పీఆర్టీయూ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మొగులప్ప, రాష్ట్ర అసోసియేట్ నాయకులు నర్సిరెడ్డి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నాగప్ప, నాయకులు కిష్టప్ప,మనోహార్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన

అనంతగిరి: పూణె మాలెగాంలో దళితులపై జరిగిన దాడికి నిరసనగా వికారాబాద్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహిపాల్, మల్లేశం, సుభాష్, రాజు, శ్రీనివాస్, జంగయ్య, రమేష్, భాస్కర్ , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



కంపుకొడుతున్న పార్కులు

కానరాని స్వచ్ఛత

- లోపలికి వెళ్లడానికి జంకుతున్న స్థానికులు
- కూర్చోవడానికి సైతం వీలులేని వైనం
- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు



శాంతినగర్ కాలనీలోని మున్సిపల్ పార్కు దుస్థితి

తాండూరు:

మున్సిపల్ పరిధిలో ఉన్న పార్కులు అధ్వానంగా మారాయి. పట్టణం నుంచి ప్రతి రోజూ ప్రయాణికులు, విద్యార్థులు లక్షల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. అలసి సొలసి పోయిన వారు కాసింత సేద తీరాలని పార్కులకు వెళితే నిలువ నీడ లేకుండా ఉన్నాయి. పార్కుల నిర్వహణను మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆదాయ మార్గాలున్న వాటిపైనే దృష్టి పెడుతున్నారే తప్ప ప్రజలకు కనీస అవసరాలు తీర్చే విషయంలో పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న పార్కులన్నీ అధ్వానంగా ఉన్నా స్వచ్ఛత పనులు మాత్రం చేపట్టడంలేదని వారు చెబుతున్నారు.

తాండూరు మున్సిపల్ పరిధిలో ఏడు పార్కులున్నాయి. అందులో ఇందిరనగర్ కాలనీలో 1, శాంతినగర్ కలనీలో–1 యశోదనగర్‌లో–1, పాత తాండూరులో –1, విశ్వంబర కాలనీలో–1, గుమాస్తానగర్ కాలనీలో–1 చొప్పున మున్సిపల్ పరిధిలో పార్కులున్నాయి. పార్కులలో ఎప్పటికప్పుడు శుభ్రతను మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించాలి. పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న పార్కు నిర్వహణ సరిగా లేక కంపు కొడుతోంది. శాంతినగర్ పార్కులో ఉన్న కొన్ని చెట్లు ఎండిపోయి కనిపించాయి. పార్కులో కూర్చునేందుకు వీలులేకుండా చెత్త చెదారంతో అపరిశుభ్రంగా ఉంది. గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు సేదతీరేందుకు పార్కులోకి వెళితే దుర్వాసన రావడంతోపాటు కూర్చోడానికి వీలులేకుండా మారింది. ఇందిరనగర్ కాలనీలో ఉన్న పార్కులోనూ అపరిశుభ్రత నెలకొంది. పలు పార్కులు చెత్తడంపింగ్ యార్డులుగా దర్శనమిస్తున్నాయి. స్వచ్ఛత పేరుతో అధికారులు హడావుడే తప్ప క్షేత్రస్థాయిలో పరిష్కరించడంలో విఫలమవుతున్నారు.

చిన్నారులు ఆటలకు దూరం..

పార్కులు నిర్వహణ సరిగా లేక పోవడంతో చిన్నారులు ఆడుకునే సామగ్రి మొత్తం శిథిలమైపోయాయి. పలు పార్కుల్లో ఊగేందుకు ఉయ్యాలలు, జారుడు బండలు, గుర్రపు బొమ్మలు లాంటివి లేక పోవడంతో చిన్నారులు ఆటలకు దూరమవుతున్నారు. తమ పిల్లలను పార్కులకు పంపితే అనారోగ్యానికి గురవుతారని తల్లి దండ్రులు వాపోతున్నారు.

ట్యాంకుల పేరుతో కబ్జాలు..

ప్రజలు సేదతీరేందుకు మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన పార్కులో పారిశుద్ధ్యం లోపించడంతో కంపుకొడుతున్నాయి. జూనియర్ కళాశాల ఎదుట ఉన్న పార్కును పూర్తిగా అధికారులు కబ్జా చేసి పలు భవనాలను నిర్మించారు. పాత తాండూరులోని అంబేడ్కర్ పార్కులో తాగునీటి వాటర్ ట్యాంకులను నిర్మిస్తూ పార్కు స్థలం లేకుండా చేశారు. మిగతా పార్కులలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది.



చిన్నారులు ఊగేందుకు ఉయ్యాల ఏదీ?

న్యూస్ బాక్స్

ఆశ్రమ భవన నిర్మాణానికి చేయూత



రవిశంకర్‌ను సన్మానిస్తున్న ఆశ్రమ స్వాములు

తాండూరు టౌన్: స్థానిక అయ్యప్ప స్వామి మురుగన్ ఆశ్రమ భవన నిర్మాణానికి తన వంతు ఆర్థిక సాయం అందజేస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పటేల్ రవిశంకర్ తెలిపారు. మంగళవారం ఆయన ఆశ్రమంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవలే ఈ ఆశ్రమం నుంచి పది మంది స్వాములు మహాపాదయాత్ర ద్వారా శబరికి చేరుకుని అయ్యప్పను దర్శించుకున్న విషయం విదితమే. పూజా కార్యక్రమాల్లో తమ వంతు ప్రత్యేకత సంపాదించుకున్న మురుగన్ ఆశ్రమ సభ్యులు శాశ్వత భవన నిర్మాణాన్ని చేపట్టాలని భావిస్తున్నారు. దీనిలో భాగంగా భవన నిర్మాణానికి తన వంతు ఆర్థిక సాయాన్ని అందిస్తానని రవిశంకర్ చెప్పారు. కాగా ఆశ్రమ స్వాములు కేశవరెడ్డి, అశోక్, రాంచందర్, రాజశేఖర్ స్వాములు రవిశంకర్‌ను ఘనంగా సన్మానించారు.

ఉపాధ్యాయుల్లో సత్ప్రవర్తన తప్పనిసరి

తాండూరు రూరల్: ఉపాధ్యాయులు సమాజంలో సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఎంఈఓ వెంకటయ్య అన్నారు. మంగళవారం సాయంత్రం ఎంపీడీఓ కార్యాలయంలోని ఠాగూర్‌హాలులో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయుడిపై ఉన్న గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మృత్యుంజయస్వామి, మొగులప్పలు ఉన్నారు.

భవానీ ఆలయంలో పౌర్ణమి ఉత్సవాలు



దామర్‌చెడ్‌లో అమ్మవారి పల్లకీ సేవలో రాజుగౌడ్



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

బషీరాబాద్: మండల పరిధిలోని దామర్‌చెడ్ భవానీ మాత దేవాలయంలో మంగళవారం పౌర్ణమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాలకు టీడీపీ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజుగౌడ్ హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన పల్లకీ సేవలోనూ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్నవారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పటేల్ రవిశంకర్ తదితరులు ఉన్నారు.



పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

తాండూరు రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంపీపీ లక్ష్మమ్మ, జడ్పీటీసీ రవిగౌడ్, ఎంపీడీఓ జగన్మోహన్ రావు, ఎంఈఓ వెంకటయ్యలు, పీఆర్టీయూ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మొగులప్ప, రాష్ట్ర అసోసియేట్ నాయకులు నర్సిరెడ్డి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నాగప్ప, నాయకులు కిష్టప్ప,మనోహార్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మురుగు కాల్వలు నిర్మించాలి



తాండూరు మున్సిపల్ పరిధిలోని గ్రీన్ సిటీ కాలనీలో మురుగు కాల్వలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో మురుగు నీటి గుంతలో పడి గాయలపాలవుతున్నారు. పారిశుద్ధ్యం లోపించడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కాలనీలో మురుగు కాల్వలు నిర్మించాలి.

- భాను పవార్, తాండూరు

లోపించిన పారిశుద్ధ్యం



తాండూరు మున్సిపల్ పరిధిలో ఉన్న పార్కుల్లో పారిశుద్ధ్యం లోపించింది. దుర్గంధం వెదజల్లుతున్నాయి. పార్కులో చిన్నారులు ఆడుకునేందుకు కనీస సౌకర్యాలు లేవు. ఫలితంగా ఆటలకు దూరమవుతున్నారు. మున్సిపల్ అధికారులు పార్కులను సత్వరం అభివృద్ధి పరచాలి.

- ఎండీ.ఫరీద్, తాండూరు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



హలో: శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
టైగర్ జిందాహే: శ్రీలక్ష్మీమహల్
11.30, 2.30, 6.30, 9.30
ఎంసీఏ: చంద్ర 11.00,
2.00, 6, 9.00
ఇఈ: శ్రీనివాస: 11.00, 2.00,
6.00, 9.00
నెపోలియన్: శివశక్తి:
11.00, 2.00, 6.00, 9.00



మురుగు.. జనం పరుగు

తాండూరు మండలం చిట్టిఘనాపూర్ గ్రామంలో మురుగుకాల్వలు అధ్వానంగా మారాయి. ఏళ్లక్రితం నిర్మించినవి కావడంతో శిథిలావస్థకు చేరి మురుగునీరు పారడం లేదు. అలాగే పంచాయతీ సిబ్బంది కూడా సకాలంలో కాల్వలు శుభ్రపరచకపోవడంతో రోడ్డుపై మురుగు పారుతోంది. - కరన్‌కోట్:

నూతన సంవత్సర వేడుకలు



విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

కరన్‌కోట్: నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని కరన్‌కోట్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులు నూతన ఉత్సహంతో చదువులపై దృష్టిసారించి మంచి మార్కులు తెచ్చుకోవాలని పాఠశాల ప్రదానోపాధ్యాయులు నర్సిరెడ్డి అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, సావిత్రి, శ్రీవాణి, భారతి, నర్మదా, అరుణ, అశ్విని, మెరాజ్‌బేగం ఉన్నారు.

న్యూస్ బాక్స్

మంత్రికి శుభాకాంక్షలు



మంత్రి మహేందర్‌రెడ్డిని కలిసిన టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాందాస్ తదితరులు

తాండూరు రూరల్: రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి. మహేందర్‌రెడ్డిని తాండూరు మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాందాస్ కలిశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో టీఆర్‌ఎస్ పార్టీ వ్యవహారాలను మంత్రి దృష్టికి రాందాస్ తీసుకెళ్లారు. అదే విధంగా ఈ నెల 4న తాండూరు పట్టణంలో జరిగే కార్యకర్తల సమావేశంలో పాల్గొనాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో తాండూరు పట్టణ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు ఉడిమేశ్వరం రాములు, టీఆర్‌ఎస్ నాయకులు వెంకటప్పలు ఉన్నారు.

రైతు సంక్షేమమే టీఆర్‌ఎస్ ధ్యేయం

బంట్వారం: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎల్.లింగయ్య అన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా నేపథ్యంలో కోట్‌పల్లి మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన

అనంతగిరి: పూణె మాలెగాంలో దళితులపై జరిగిన దాడికి నిరసనగా వికారాబాద్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీల అభ్యున్నతికి కృషి

- ☆ నేడు కొడంగల్‌కు ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ రాక
- ☆ షాదీఖానాకు శంకుస్థాపన
- ☆ కేఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో సమావేశం
- ☆ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న గురునాథ్‌రెడ్డి

కొడంగల్: ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక టీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముస్లింల అభివృద్ధిలో భాగంగా మతపెద్దలైన మౌజమ్‌లు, ఇమామ్‌లకు ప్రతి నెలా రూ.వెయ్యి గౌరవ వేతనం ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. నియోజకవర్గంలోని 81 మసీదుల్లో 162 మందికి గౌరవ వేతనం మంజూరైందని తెలిపారు. ఒక్కొక్కరికి 12 నెలల గౌరవ వేతనానికి సంబంధించి రూ.12వేల చెక్కులను అందచేయడానికి ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ బుధవారం కొడంగల్‌కు విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో ఉన్న షాదీఖానాకు రూ.25 లక్షలు మంజూరయ్యాయని, దాని నిర్మాణానికి బుధవారం ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని వివరించారు. దీంతో పాటు పేద ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

కొడంగల్ రూరల్: దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు కావలి నర్సింలు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక బస్టాండులో వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు బస్‌పాస్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులు నిరుత్సాహం చెందకుండా ముందుకు సాగాలని చెప్పారు.

ప్రభుత్వం అందించే ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బస్‌పాస్ కోసం 30 మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ సిబ్బంది వెంకట్రాములు ఉన్నారు.

యువశక్తి నిర్వీర్యం!

- రుణాలు అందక ఆందోళన
- 2015 నుంచి 2017 వరకు నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- పథకం ఉందో..? లేదో.. తెలియని దుస్థితి



లాటరీ ద్వారా రుణాల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న అధికారులు (ఫైల్)

దౌల్తాబాద్: యువతకు స్వయం ఉపాధి కల్పించి వారి భవితకు భరోసా కల్పించాల్సిన రాజీవ్ యువశక్తి పథకం నీరుగారిపోతోంది. ఏటా యువకులు దరఖాస్తు చేసుకుంటున్నా సంబంధిత అధికారులు రుణాలు మంజూరు చేయకపోవడంతో సదరు పథకంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2015 నుంచి 2017 వరకు రుణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కనీసం నిధులు విడుదల చేయలేదు. రుణాలపై ఆశలు పెట్టుకున్న నిరుద్యోగ యువకులకు నిరాశే మిగిలింది. యువజన సర్వీసు శాఖ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఓసీల్లో ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించి స్వయం ఉపాధి రుణాలు ఇవ్వడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

అర్హులు వీరే..

1987 నుంచి యువశక్తి పథకం అమలవుతోంది. 1996 నుంచి 2003 వరకు స్వయం ఉపాధి పథకంగా(సీఎంఈవై) కొనసాగిన దీనికి 2004 నుంచి 2014 వరకు రాజీవ్ యువశక్తి పథకంగా పేరు మార్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు యువజన సర్వీసు శాఖ నుంచి రుణాల ఊసేలేదు. ఎస్సీ, బీసీ రుణాల కార్పొరేషన్ ద్వారా రుణాలందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చినా కొన్ని బ్యాంకుల నుంచి సహకారం కొరవడిందని యువత నిరాశ వ్యక్తం చేస్తున్నారు. నూతన సంవత్సరం ప్రారంభమైనా ప్రభుత్వం నుంచి ఎలాంటి విధివిధానాలు అందకపోవడంతో అధికారులు ఏమీ చేయలేని అయోమయ పరిస్థితిలో ఉన్నారు. అప్పట్లో ఏటా మండలం నుంచి 10 నుంచి 15 మందికి 30శాతం సబ్సిడీపై రుణాలు అందించేవారు. ఈ రుణాలతో యువత స్వయం ఉపాధి పొంది దుకాణాలు, ఇతర వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా లబ్ధిపొందేవారు. ఇప్పటివరకు ఈ రుణాలపై ఎలాంటి స్పష్టత రాకపోవడంతో యువకులు తీవ్ర నిరుత్సాహా నికి గురవుతున్నారు. ఇటీవల బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రుణాలు అందజేస్తామని ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేసినా నేటికీ రుణాలు మంజూరు చేయలేదు. రాజీవ్‌యువ శక్తి పథకం ఉన్నాట్లా.. లేనట్లా అని యువత అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

హలో సాక్షి..

వికారాబాద్ : 97053 48161
వికారాబాద్ అర్బన్ : 99598 42701
ధారూరు : 97053 47267
నవాబుపేట : 8978725066
మోమిన్‌పేట్ : 97053 47269
బంట్వారం : 99488 10667
మర్పల్లి : 95738 37413
అనంతగిరి : 99593 24600

సాక్షి వికారాబాద్
మన వికారాబాద్
బుధవారం | జనవరి | 3 | 2018

మూతపడ్డ కొనుగోలు కేంద్రం

- తక్కువ ధరలకే కందుల కొనుగోళ్లు
- అదనుగా భావిస్తున్న వ్యాపారులు, దళారులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



బీట్లు నిర్వహిస్తున్న వ్యాపారులు



కందులు కొంటున్న చిరువ్యాపారులు

మర్పల్లి: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం మూతపడింది. కొనుగోలు చేసేలా ప్రతీ మండలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. రైతులు పండించిన పంట ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు వారం రోజుల కిందట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గిడ్డంగిలో ఎమ్మెల్యే సంజీవరావు కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కందుల బస్తాలకు తూకాలు వేశారు. మరుసటి రోజు నుంచి ఇంతవరకు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతుల నుంచి ఒక్క బస్తా కందులు కొనుగోలు చేసిన దాఖలాలులేవు. కొనుగోలు కేంద్రంలో కందులు విక్రయించేందుకు రైతులు కేంద్రం చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఏలాంటి సమాధానం రావడంలేదు. కొనుగోలు కేంద్రం మూసి ఉండడంతో రైతులు తప్పని పరిస్థితుల్లో మర్పల్లి వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారులు నిర్వహించే బీట్లకు కందులను తరలిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు క్షేత్రస్థాయిలో విరుద్ధంగా కొనసాగడంతో రైతులు నష్టాలు చవిచూస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు సిండికేట్‌గా మారి ఇష్టారీతిగా కందులు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం క్వింటాల్ కందులకు రూ.5450 ప్రకటించినా వ్యాపారులు మాత్రం మంగళవారం నిర్వహించిన బీట్లలో క్వింటాల్ కందులు రూ.4, 000 నుంచి రూ.4,500 వరకు వెచ్చించి కొనుగోళ్లు చేశారు. దీంతో క్వింటాల్ కందులకు రూ.950 నుంచి రూ.1450 వరకు నష్టపోయారు. ఇక చిల్లర కాంటాల వారు క్వింటాల్ కందులకు రూ.4,100 వచ్చించి కొనుగోలు చేశారు. మర్పల్లి మార్కెట్‌లో రైతులను నిలువునా దోచుకుంటున్నా మార్కెట్ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపించారు. చిరు కాంటాల వారి వద్ద వారం వారం వచ్చే మాముళ్లకు ఆశపడి తమ ఉత్పత్తులకు మద్దతు ధర ఇప్పించాల్సిన మార్కెట్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడ్డారు.

వంతెన నిర్మించాలి



బంట్వారం: కోట్‌పల్లి మండలంలోని నాగుసాన్‌పల్లి వాగుపై వంతెన లేక ఇబ్బందులు కలుగుతున్నాయి. వర్షా కాలంలో సమస్య మరింత ఎక్కువగా ఉంటోంది. వాగు పారితే ఎక్కడి వారు అక్కడే ఉండిపోవాల్సిందే. తరచుగా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి పలుసార్లు సమస్యను తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

న్యూస్ బాక్స్

రైతు సంక్షేమమే టీఆర్‌ఎస్ ధ్యేయం



సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న లింగయ్య

బంట్వారం: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎల్.లింగయ్య అన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా నేపథ్యంలో కోట్‌పల్లి మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం, అమర్‌నాథ్‌రావు, సోమేశ్వర్, యాకూబ్, ప్రేమ్‌కుమార్, పెంటారెడ్డి, బందెయ్య, ఏసయ్య పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన



నిరసన తెలుపుతున్న నాయకులు

అనంతగిరి: పూణె మాలెగాంలో దళితులపై జరిగిన దాడికి నిరసనగా వికారాబాద్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహిపాల్, మల్లేశం, సుభాష్, రాజు, శ్రీనివాస్, జంగయ్య, రమేష్, భాస్కర్ , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

లింగాయత్‌ల సమస్యలు పరిష్కరించాలి

మర్పల్లి: వీరశైవ లింగాయత్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సంఘం మర్పల్లి అధ్యక్షుడు గాండ్ల ప్రభు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సంగమేశ్వర ఆలయంలో లింగాయత్‌లు సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ నేడు వీరశైవ లింగాయత్‌లకు ప్రత్యేకంగా విద్య, ఉద్యోగ, ఉపాధీ రంగాలతో పాటు ఆర్థికంగా, రాజకీయంగా ప్రభుత్వం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వీరశైవ లింగాయత్ విద్యార్థుల కోసం ప్రతీ జిల్లా కేంద్రంలో గురుకులాలు ఏర్పాటుచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు శ్రీనివాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

వీరశైవ లింగాయత్‌ల నూతన కార్యవర్గం ఎన్నిక

మర్పల్లి: మర్పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గాండ్ల ప్రభు, ఉపాధ్యక్షుడిగా సూనంపల్లి నాగరాజ్, ప్రధాన కార్యదర్శిగా మన్నెపల్లి సిద్రాములు, సహాయ కార్యదర్శిగా కొప్పుల ప్రభు, కోశాధికారిగా జిలుకర గుండయ్యలను ఎన్నుకున్నారు.

ధారూరులో శివ స్వాముల దీక్షలు

ధారూరు: మండల కేంద్రంలో కొంతమంది భక్తులు శివ మాలలు ధరించి శివదీక్షను మంగళవారం చేపట్టారు. శివరాత్రి సందర్భంగా 41 రోజుల పాటు శివదీక్షను పాటించనున్నారు. వీరంతా ధారూరులోని శ్రీ వీరభద్వేశ్వర ఆలయంలో శివాలయం, విష్నేశ్వర, సుబ్రమణ్యేశ్వర, నందీశ్వర, పార్వతిమాత విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారీ చెన్న బసవయ్యస్వామి శివస్వాములకు మాలలు వేసి పూజలు చేయించారు. మండలంలోని పలు గ్రామాల్లోని శివాలయాల్లో శివ మాలలు ధరించి శివదీక్షను స్వాములు ప్రారంభించారు.



హలో: ఏషియన్ శైలజ :
(వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీప : సినీమాక్స్
(వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప :శాంత్‌మహల్
(తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00





ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

ధారూరు: మండలంలోని అల్లిపూర్ సమీపంలో చిన్నగూని సంగయ్య పొలంలోని విద్యుత్ తీగలు నేలను తాకేలా కిందకు వాలి ఉన్నాయి. పొలంలో ఏ పని చేయాలన్న రైతు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని చేస్తున్నాడు. ఏ మాత్రం జాగ్రత్తగా లేకపోయినా ప్రాణాలు గాలిలో కలిసిపోవాల్సిందేనని రైతు ఆందోళన వ్యక్తంచేస్తున్నాడు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని కోరుతున్నాడు.

ప్రతీ వార్డులో స్వచ్ఛత పాటించాలి

వికారాబాద్ అర్బన్: ప్రతీ వార్డులో పరిశుభ్రతను పాటించి స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమానికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు పాత గంజ్, 9వ వార్డు ఎన్నెపల్లిలో మున్సిపల్ కార్మికాలు చేస్తున్న పారిశుద్ధ్య పనులు మంగళవారం పరిశీలించారు. ఆయా వార్డుల ప్రజలకు స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల చుట్టూ ఎలాంటి వ్యర్థాలు ఉన్నా మురుగు కాలువలు పూడ్చుకపోయినా మున్సిపల్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. మున్సిపల్ యాప్‌ను కూడా అన్ని వార్డుల్లో గోడలకు అతికించామని, సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని సమస్యలను యాప్ ద్వారా తెలపాలన్నారు. ఈ నెల చివరిలో కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారుల బృందం వస్తుందని వారు మున్సిపల్‌లోని వార్డుల్లో పారిశుద్ధ్యాన్ని పరిశీలిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సింలు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాంనివాస్ రాఠీ, మున్సిపల్ మేనేజర్ నరేష్ కుమార్, అసిస్టెంట్ ఏఈలు శ్రీకాంత్, గుణాకర్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏసుదాస్, బిల్ కలెక్టర్ గోపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నెపల్లిలో మురుగు కాలువలను తీయిస్తున్న దృశ్యం



కార్మికులకు స్వీట్లు పంచుతున్న చైర్మన్

కార్మిక సమస్యలు పరిష్కరిస్తా : మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ

మున్సిపల్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మంగళవారం కేక్ కట్ చేశారు. అనంతరం కమిషనర్ సత్యనారాయణరెడ్డితో కలిసి కార్మికులకు స్వీట్ డబ్బాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం పారిశుద్ధ్యంగా ఉందంటే కార్మికులే ప్రధాన కారణమన్నారు. కార్మికులకు అవసరమైన వస్తు సామగ్రిని అందిస్తామన్నారు. త్వరలో వికారాబాద్‌కు వచ్చే స్వచ్ఛ సర్వేక్షన్ బృదం మంచి మార్కులు కేటాయించేలా కార్మికులు పనిచేయాలన్నారు. నెల రోజులుగా స్వచ్ఛ సర్వేక్షన్ పనులు విజయవంతంగా కొనసాగుతున్నాయని, అందులో కార్మికుల పాత్ర ఎంతగానో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ సత్యనారాయణ, శానిటేషన్ ఇన్‌చార్జి ఏసుదాస్, జవాన్లు చిన్నయ్య, వినోద్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మోమిన్‌పేట్: మండలంలోని సర్వేపల్లి రాధాకృష్ణ భవనంలో టీఎస్ యూటీఎఫ్ మండల నాయకులు 2018 సంవత్సరపు క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో టీఎస్ యూటీఎఫ్ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం, మండల అధ్యక్షుడు పీ.ప్రాణేశ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు సత్యనారాయణ, కుమార్, వెంకటయ్య, నర్సింహులు, జీహెచ్‌ఎం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల్లో సత్ప్రవర్తన తప్పనిసరి

తాండూరు రూరల్: ఉపాధ్యాయులు సమాజంలో సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఏంఈఓ వెంకటయ్య అన్నారు. మంగళవారం సాయంత్రం ఎంపీడీఓ కార్యాలయంలోని ఠాగూర్‌హాలులో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏంఈఓ మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయుడిపై ఉన్న గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

ఇంటర్వ్యూ



ఎం.శివరాజు

ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల

అంశం: ప్రత్యేక తరగతులు

ప్రశ్న: కళాశాలలో విద్యార్థులకు సిలబస్ పూర్తయ్యిందా?

జవాబు: సిలబస్ పూర్తయ్యింది. ప్రస్తుతం కళాశాలలో మొత్తం 321 మంది విద్యార్థులున్నారు.

ప్రశ్న: కళాశాలలో ఏమైనా ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నారా?

జవాబు: పరీక్షలు సమీపిస్తున్నందున సాయంత్రం వేళలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. మధ్యాహ్నం 3.20 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు తరగతులు ఉంటున్నాయి.

ప్రశ్న: కళాశాలలో సరిపడా అధ్యాపకులు ఉన్నారా?

జవాబు: ప్రస్తుతం 12 మంది గెస్ట్ లెక్చరర్లతో తరగతులు కొనసాగుతున్నాయి.

ప్రశ్న: ప్రస్తుతం కళాశాలలో ఏయే కోర్సులు కొనసాగుతున్నాయి?

జవాబు: తెలుగు మీడియంలో హెచ్‌ఈసీ, సీఈసీ, ఉర్దూ మీడియంలో సీఈసీ, హెచ్‌ఈసీ, బీపీసీ కోర్సులు కొనసాగుతున్నాయి.

ప్రశ్న: కళాశాల అభివృద్ధికి ఏమైనా నిధులు మంజూరయ్యాయా?

జవాబు: వికారాబాద్ కళాశాల మంజూరు అయినప్పుడు రూ.2.20 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అందులో రూ.కోటి నిధులతో ప్రస్తుతం ఉన్న భవనాన్ని నిర్మించారు. మిగితా నిధులు రూ.1.20 కోట్లతో మొదటి, రెండో అంతస్థుల నిర్మాణానికి సంబంధించిన ఫైల్ సీఎం పేషిలో ఉంది. కళాశాలకు గ్రిల్స్ ఏర్పాటు చేయడానికి కలెక్టర్ తన నిధుల నుంచి రూ.2 లక్షలు మంజూరుచేశారు.

ప్రశ్న: విద్యార్థులకు మీరిచ్చే సలహా?

జవాబు: విద్యార్థులు కష్టపడి చదవాలి. ఈ రెండు నెలలు సమయం వృథా చేయకుండా కష్టపడి చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారు.

– అనంతగిరి

ఆశ్రమ భవన నిర్మాణానికి చేయూత

తాండూరు టౌన్: స్థానిక అయ్యప్ప స్వామి మురుగన్ ఆశ్రమ భవన నిర్మాణానికి తన వంతు ఆర్థికసాయం అందజేస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పటేల్ రవిశంకర్ తెలిపారు. మంగళవారం ఆయన ఆశ్రమంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవలే ఈ ఆశ్రమం నుంచి పది మంది స్వాములు మహాపాదయాత్ర ద్వారా శబరికి చేరుకుని అయ్యప్పను దర్శించుకున్న విషయం విదితమే. పూజా కార్యక్రమాల్లో తమ వంతు ప్రత్యేకత సంపాదించుకున్న మురుగన్ ఆశ్రమ సభ్యులు శాశ్వత భవన నిర్మాణాన్ని చేపట్టాలని భావిస్తున్నారు. దీనిలో భాగంగా భవన నిర్మాణానికి తన వంతు ఆర్థిక సాయాన్ని అందిస్తానని రవిశంకర్ చెప్పారు.

ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోండి

మోమిన్‌పేట్: ఖాతాదారులు నగదు తీసుకెళ్లే బదులుగా ఆన్‌లైన్ సేవలతో సులభంగా లావాదేవీలు నిర్వహించుకోవచ్చని హెచ్‌డీసీసీ బ్యాంకు మేనేజర్ మల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణలో రైతులకు, ఖాతాదారులకు ఆన్‌లైన్ సేవలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువులు, క్రిమి సంహారక మందులకు పూర్తిగా డిజిలైజేషన్ సేవల ద్వారా అందిస్తున్నామన్నారు. ఆన్‌లైన బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్, ఏటీఎం కార్డుల వల్ల నగదు లేకుండా పనులు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్లు అంజిరెడ్డి, సుభాష్‌గౌడ్, అసిస్టెంట్ మేనేజర్ షరీన్, ఐటీ మేనేజర్ శిరీష, అక్షిత్, సీఈఓ శేఖర్, డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి